


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 120 | గురువారం 30 - 04 -2026 | పేజీలు : 12 | వెల-3


## సలాం సన్‌రైజర్స్... ముంబైపై సంచలన ఛేజింగ్ విజయం



# పార్టీ కోసం కష్టపడ్డవారికే పదవులు



ఎంత సీనియర్ అయినా పట్టించుకోను

ప్రజలకోసం పాటుపడుతూ..పార్టీ కోసం కష్టపడాల్సిందే

దేశంలో అత్యంత క్రమశిక్షణ కలిగిన పార్టీ టిడిపి

పార్టీ అభివృద్ది కార్యక్రమాల అమలుకు లోకేశ్ విశేష కృషి

సామాన్య మహిళా కార్యకర్తకు పోలిట్‌బ్యూరోలో స్థానం కల్పించాం

వచ్చే ఎన్నికల్లో ఇప్పటికన్నా రెట్టింపు ఓట్లు రాబట్టుకునేలా కృషి

టిడిపి కార్యవర్గ ప్రమాణస్వీకారంలో చంద్రబాబు పిలుపు

## తెలుగుదేశం కార్యవర్గ ప్రమాణ కార్యక్రమం

పాతకొత్తల కలయికతో

పలువురికి పదవులు

ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన లోకేశ్





## బెంగాల్‌లో ముగిసిన చివరి దశ పోలింగ్...

మే 4న ఫలితాలపై తీవ్ర ఉత్కంఠ



పశ్చిమ బెంగాల్‌లో ముగిసిన

తుది విడత అసెంబ్లీ ఎన్నికలు

సాయంత్రం 5 గంటల వరకు రికార్డు

స్థాయిలో 89.90 శాతం ఓటింగ్ నమోదు

వివిధ ప్రాంతాల్లో చెదురుమదురు

ఘర్షణలు, పరస్పరం ఆరోపణలు

మే 4న వెలువడనున్న ఎన్నికల ఫలితాలు

మమతా బెనర్జీ, సువేందు అధికారి

భవితవ్యంపై ఉత్కంఠ

## నేడే ఏపీ టెన్త్ ఫలితాలు



ఉదయం 11 గంటలకు ఏపీ

పదో తరగతి ఫలితాల విడుదల

ఫలితాలను ప్రకటించనున్న విద్యాశాఖ

మంత్రి నారా లోకేశ్

అధికారిక వెబ్‌సైట్, వాట్సాప్, యాప్

ద్వారా ఫలితాలు తెలుసుకునే అవకాశం

ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా పరీక్షలు రాసిన

6.30 లక్షల మంది విద్యార్థులు

# ఐదు రాష్ట్రాల్లో విజయంతో హ్యాట్రిక్

బెంగాల్లో ఓటింగ్ పెరగడం ప్రజల ఉత్సాహానికి సంకేతం

బెంగాల్లో బిజెపి అధికారంలోకి రాబోతోంది

మే4న ఫలితాలతో ఇది రూఢీ కానుంది

గంగా ఎక్స్‌ప్రెస్‌వేను ప్రారంభించిన ప్రధాని మోడీ

పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత పోలింగ్‌లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని, గత ఎన్నికల తరహాలో కాకుండా ఎలాంటి భయాలు లేని వాతావరణంలో ప్రజలు తమ ఓటుహక్కును వినియోగించుకుంటున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రజాస్వామ్య పటిష్టతకు ఇది సంకేతమని తెలిపారు. ప్రజాస్వామ్య పండుగలో



# ఇంధనాన్ని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు



స్టాక్ ఉంచుకుని 'నో స్టాక్' బోర్డులు

పెట్టే బంకులపై కఠిన చర్యలకు

మంత్రి ఆదేశాలు

ఆక్వా, వరి రైతులకు ఇంధన కొరత

రాకుండా చూడాలన్న మంత్రి

సోషల్ మీడియాలో తప్పుడు

ప్రచారం చేసే వారిపై కేసులు

నమోదు చేయాలని ఆదేశాలు

## పెట్రోల్ కొరతపై వైసీపీదే కుట్ర

పెట్రోల్ కొరతపై వైసీపీ

భయాందోళనలు సృష్టిస్తోందన్న

మంత్రి పార్థసారథి

మంగళవారం నాటికే 75 శాతం

బంకుల్లో ఇంధన సరఫరా పూర్తి

గూగుల్ రాకను చూసి ఓర్వలేకే

వైసీపీ ప్రజల దృష్టిని

మళ్లిస్తోందని వ్యాఖ్య



## బెంగళూరులో వాన బీభత్సం...

### ఏడుగురి మృతి



బెంగళూరులో భారీ వర్షానికి కూలిన

ప్రభుత్వ ఆసుపత్రి ప్రహరీ గోడ

ప్రమాదంలో ఏడుగురు మృతి, 11

మందికి తీవ్ర గాయాలు

మృతుల్లో ముగ్గురు చిన్నారులు,

ఇద్దరు మహిళలు

ఘటనా స్థలాన్ని సందర్శించిన

ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

## అత్యాచార బాధిత మహిళకు భరోసా



### కారకులపై కఠిన చర్యలు తీసుకుంటామన్న శైలజ

విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలులో మహిళపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ తెలిపారు.

# పార్టీ కోసం కష్టపడ్డవారికే పదవులు

తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి, రాష్ట్ర పురోగతికి కృషి చేసిన వారికే పార్టీ పదవుల్లో పెద్దపీట వేస్తామని తెలుగుదేశం అధ్యక్షుడు , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సీనియారిటీ ఉంటే పదవులు రావని, సిన్సియార్టీతో పనులు చేసేవారిని ఆదరిస్తామని అన్నారు. తనకు అత్యంత దగ్గర వారైనా కప్పు కాఫీ ఇచ్చి పంపుతానే తప్ప, పార్టీ పదవులు అప్పగించి తప్పు చేయనని స్పష్టం చేశారు. తాను గుడ్డిగా ఎవరికీ బాధ్యతలు అప్పగించనని, రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేవారినే ప్రోత్సహిస్తానని చంద్రబాబు నాయుడు తేల్చి చెప్పారు. బలమైన కేడర్ కలిగిన ఏకైక పార్టీ టీడీపీ అని అన్నారు. దేశంలో టీడీపీలాగా క్రమశిక్షణ కలిగిన పార్టీ ఎక్కడా లేదని అభిప్రాయపడ్డారు. బుధవారం తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. మంగళగిరి పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పొలిట్ బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీల సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగాచంద్రబాబు మాట్లాడుతూ..'కార్యకర్తే అధినేత అనే మన సిద్దాంతాన్ని ఆచరణలో చూపిద్దాం. లోకేష్ పార్టీలో ప్రక్షాళన తెచ్చి కార్యకర్తలకు బీమా కల్పించారు. ప్రతి పోలింగ్ బూత్‌లోనూ మనం బలపడాలి. వచ్చే ఎన్నికల్లో 2024లో వచ్చిన ఓట్ల కంటే ఎక్కువ రావాలి. అన్ని సమీకరణలు చూసి కార్యవర్గాన్ని ఎంపిక చేశాం. సీనియారిటీ, సిన్సియారిటీ, కమిట్‌మెంట్ చూసి పదవులకు ఎంపిక చేశాం. 4 దశాబ్దాలుగా కమిటీలను నియమిస్తున్నాం. కానీ, ఇంతవరకు ఎప్పుడూ ఇంత కసరత్తు చేయలేదు. సీనియర్లను గౌరవిస్తూ కొత్తవారికి అవకాశం ఇచ్చాం. ఒక మండల పార్టీ నేతను పొలిట్ బ్యూరో మెంబర్‌ను చేశాం. సామాన్య కార్యకర్తలకు పార్టీలో పదవులొచ్చాయి' అని అన్నారు. ఒక్క ఓటమితోనే రాజకీయ పార్టీలు చాపచుట్టేస్తున్నాయి. గెలిచినా.. ఓడినా.. సగర్వంగా ఎగిరే జెండా పసుపు జెండా. 44 ఏళ్లలో అనేక సంక్షోభాలు, సవాళ్లను చూశాం. పసుపు జెండా పౌరుషం ఎప్పుడూ తగ్గలేదు. 2024 ఎన్నికల్లో వచ్చిన ఓట్ల కంటే వచ్చే ఎన్నికల్లో అధికంగా రావాలని దిశానిర్దేశం చేశారు. కార్యకర్తే అధినేత అనేది మన సిద్దాంతం.. ఆచరణలో చేసి చూపించాం అని చంద్రబాబు అన్నారు. తెలుగు జాతి ఉన్నంతకాలం తెలుగుదేశం పార్టీ కొనసాగుతుందని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తలే అసలు బలం అని పేర్కొన్నారు. తెలుగుదేశం కార్యకర్తలు ఎప్పుడూ మీసం మెలేస్తారని, ఎవరికీ తలవంచరని అన్నారు. నూతన కమిటీలను ఎన్నో వడపోతలు, వ్యూహాలతో ఏర్పాటు చేశామని చంద్రబాబు తెలిపారు. కార్యకర్తే అధినేత అనే నినాదాన్ని కేవలం మాటలకే పరిమితం చేయకుండా విధానంగా మార్చుకున్నామని పేర్కొన్నారు. మహిళలకు అధిక ప్రాధాన్యం ఇచ్చామని, మహిళా బిల్లుకు పూర్తిగా మద్దతు ఇచ్చామని చెప్పారు. చదువుకున్న వారికి మంత్రి పదవులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు చంద్రబాబు.. రామ్మోహన్ నాయుడు, శబరి, రాజేష్ వంటి యువ నాయకులను జాతీయ ఉపాధ్యక్షులుగా నియమించామని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో నారా లోకేష్ కీలక పాత్ర పోషించారని, ట్రైనింగ్ క్లాసులు నుంచి కార్యకర్తల సంక్షేమం వరకు సమర్థవంతంగా నిర్వహించారని కొనియాడారు. రాష్ట్రానికి 20 లక్షల ఉద్యోగాలు తీసుకురావాలనే లక్ష్యంతో లోకేష్ కృషి చేస్తున్నారని చంద్రబాబు తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఏపీకి రావడానికి లోకేష్ కృషే కారణమని పేర్కొన్నారు. ఆయన సామర్థ్యాన్ని గుర్తించి వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు అప్పగించామని చెప్పారు. అది పదవి కాదని, అత్యున్నత బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో టీడీపీ బలం పెరగాలని, 2024 ఎన్నికల్లో వచ్చిన ఓట్లకంటే మరింత ఎక్కువ ఓట్లు సాధించాలని పిలుపునిచ్చారు. గతంలో కార్యకర్తలు ఎదుర్కొన్న కష్టాలు తనకు గుర్తున్నాయని అన్నారు టీడీపీ అధినేత చంద్రబాబు.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ కేంద్ర సహకారంతో గట్టెక్కిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. ఒక్కో అడుగు ముందుకు వేస్తూ వ్యవస్థలను గాడిలో పెడుతున్నామని అన్నారు. నిలిచిపోయిన కేంద్ర పథకాలను పునరుద్ధరించామని, అప్పులను రీషెడ్యూల్ చేస్తున్నామని చెప్పారు. సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్నామని, ప్రజలకు వాట్సాప్ సేవలు అందిస్తున్నామని తెలిపారు. గూగుల్ క్లౌడ్ ఏఐ డేటా సెంటర్ సహా పలు ఐటీ సంస్థలను తీసుకువచ్చి విశాఖపట్నాన్ని టెక్ నగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ప్రత్యర్థి పార్టీపై కూడా చంద్రబాబు తీవ్ర విమర్శలు చేశారు. అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాన్ని నాశనం చేశారని, ఇప్పుడు కూడా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.

ప్రభుత్వానికి నిధులు వస్తుంటే వాటిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఫేక్ ప్రచారంతో ప్రజల్లో అనుమానాలు కలిగించడంలో ప్రత్యర్థి పార్టీ ముందుంటుందని విమర్శించారు. అయితే ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, కుట్రలకు ఇక కాలం చెల్లిందని స్పష్టం చేశారు. గొడ్డలి పార్టీ చేస్తున్న విధ్వంసాన్ని అనునిత్యం ప్రజలకు చెప్పాలని అన్నారు. కిల్లింగ్ మనస్తత్వంతో ఉన్న పార్టీకి సంక్షేమం పట్టదని.. అభివృద్ధి అంటే గిట్టదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు తీసుకువస్తుంటే వాటిని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని.. అయినప్పటికీ ప్రభుత్వంపై విశ్వాసంతో పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. ప్రత్యర్థి పార్టీ కుట్రలకు ఇక కాలం చెల్లిందన్నారు. 'ఓసీడీ అనేది ఓ వ్యాధి.. గొడ్డలి పార్టీకి ఇప్పుడు సీసీడీ వ్యాధి సోకింది. క్రెడిట్ చోరీతో గొడ్డలి పార్టీ అనారోగ్యానికి గురైంది. వీళ్లని ఇలాగే వదిలేస్తే.. దేశానికి స్వాతంత్య్రం కూడా తామే తెచ్చామని చెబుతారు. ఆపరేషన్ సిందూర్‌కు డ్రోన్లు కూడా ఇచ్చామని గొడ్డలి పార్టీ చెప్పేలా ఉంది. ఫేక్ ప్రచారంతో మనకే అనుమానం వచ్చేలా చేయడంలో గొడ్డలి పార్టీ ముందుంటుందని అంటూ సీఎం చంద్రబాబు వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

## ఇంధనాన్ని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు:

ఇంధనాన్ని పక్కదారి పట్టిస్తూ, కృత్రిమ కొరత సృష్టించే వారిపై ఉక్కుపాదం మోపాలని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత, అక్రమాలపై మంత్రి నాదెండ్ల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. అక్రమాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఇంధన బంకుల నిర్వహణపై పలు కీలక సూచనలు చేశారు. కొన్ని బంకుల్లో స్టాక్ ఉన్నప్పటికీ 'నో స్టాక్' బోర్డులు పెట్టి వినియోగదారులను ఇబ్బంది పెడుతున్నారని, అలాంటి యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇంధన లభ్యతను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం అమలు చేస్తున్న 'రేషన్ పద్ధతి'ని కొనసాగించాలని సూచించారు.ముఖ్యంగా ఆక్వా, వరి రైతులకు వ్యవసాయ పనులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇంధన సరఫరాలో ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. సోషల్ మీడియా వేదికగా ఇంధన కొరతపై తప్పుడు వార్తలు వ్యాప్తి చేస్తూ ప్రజల్లో భయాందోళనలు సృష్టించే వారిని గుర్తించి, వెంటనే కేసులు నమోదు చేయాలని పోలీసు శాఖను ఆదేశించారు. ఇంధనం పోయడానికి నిరాకరిస్తున్న బంకులపై 1967 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదులు వస్తున్నాయని, వాటిపై జిల్లా అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. గతంతో పోలిస్తే రాష్ట్రంలో బంకుల మూసివేత గణనీయంగా తగ్గిందని, చమురు కంపెనీల నుంచి ఇంధన సరఫరా కూడా మెరుగుపడిందని నాదెండ్ల మనోహర్ తెలిపారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు.

## పెట్రోల్ కొరతపై వైసీపీదే కుట్ర

రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరతపై ప్రతిపక్ష వైసీపీ భయాందోళనలు సృష్టిస్తోందని ఏపీ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్రంగా విమర్శించారు. కృష్ణా జిల్లా కారకంపాడులో మాట్లాడిన ఆయన, మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకే కొరత ఉన్న 75 శాతం బంకుల్లో ఇంధన సరఫరా పూర్తి చేశామని, బుధవారానికి పరిస్థితి పూర్తిగా అదుపులోకి వస్తుందని స్పష్టం చేశారు.విశాఖపట్నంలో గూగుల్ వంటి అంతర్జాతీయ సంస్థ శంకుస్థాపన చేస్తుంటే, ఆ అభివృద్ధిని చూసి ఓర్వలేకే వైసీపీ ప్రజల దృష్టిని మళ్లించేందుకు కుట్ర చేస్తోందని మంత్రి ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి రూ. 9 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, దేశంలోని పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వస్తున్నాయని తెలిపారు. ఈ వాస్తవాలు వైసీపీ నేతలకు కనిపించడం లేదా అని ఆయన ప్రశ్నించారు.ప్రతిపక్షం ప్రజల్లో అనవసరమైన ఆందోళన కలిగించడం వల్లే వినియోగదారులు అధికంగా ఇంధనం కొనుగోలు చేస్తున్నారని, ఇదే కృత్రిమ కొరతకు కారణమవుతోందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ సమస్యపై రోజూ సమీక్ష నిర్వహిస్తూ పరిస్థితిని చక్కదిద్దుతున్నారని తెలిపారు. గత ప్రభుత్వం ఆరు నెలల్లో చెల్లించలేని రైతు బకాయిలను తాము 48 గంటల్లోనే చెల్లించామని మంత్రి గుర్తుచేశారు. రైతాంగ వ్యవస్థలను చిన్నాభిన్నం చేసి, ఇప్పుడు వైసీపీ నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు.

## అత్యాచార బాధిత మహిళకు భరోసా

బుధవారం ఈ ఘటనలో బాధిత మహిళకు రాయపాటి శైలజ వీడియో కాల్ చేసి.. ఫోన్‌లో పరామర్శించారు. న్యాయం చేస్తామని ఈ సందర్భంగా బాధితురాలికి రాయపాటి శైలజ హామీ ఇచ్చారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను రాయపాటి శైలజ.. బాధితురాలిని అడిగి తెలుసుకున్నారు. పల్నాడు జిల్లా రెంటచింతలకు చెందిన దంపతులు ఉపాధి నిమిత్తం విశాఖపట్నంలో నివసిస్తున్నారు. గత ఆదివారం సాయంత్రం వివాహిత విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణించింది. గుర్తు తెలియని వ్యక్తి జనరల్ బోగిలో ఉన్న ఆమెను ఏసీ బోగిలోకి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. బాధిత మహిళ.. రెంటచింతల పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. వైద్య పరీక్షల నిమిత్తం ఆమెను మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ అత్యాచార ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ అత్యాచార ఘటన బహిర్గతం కావడంతో ఈ ఘటనపై రెంటచింతల పోలీసులతో మహిళా కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజ మాట్లాడారు. నిందితుడిని కఠినంగా శిక్షించేలా చర్యలు చేపట్టాలని పోలీసులకు రాయపాటి శైలజ సూచించారు.

## ఇక నుంచి నేను మంచివాడిగా ఉండబోను:

## రైఫిల్ పట్టుకుని ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక!



ఇక నుంచి తాను మంచివాడిగా ఉండనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొంటూ, తాను రైఫిల్ పట్టుకున్నట్లు ఉన్న ఫొటోను ట్రూత్ సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు. ఇరాన్‌తో యుద్ధం నేపథ్యంలో ఆ దేశానికి ఆయన మరోసారి హెచ్చరిక జారీ చేశారు. చర్చల విషయంలో ఇరాన్ సరిగ్గా వ్యవహరించలేకపోతోందని విమర్శించారు. అణు ఒప్పందం ఎలా చేసుకోవాలో వారికి తెలియడం లేదని అన్నారు. ఈ విషయంలో వారు తెలివిగా వ్యవహరిస్తే బాగుంటుందని అన్నారు. ఇక మీదట తాను అంత మంచివాడిగా ఉండనని పేర్కొన్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరగడం, అమెరికా-ఇరాన్ మధ్య దౌత్యపరమైన ప్రతిష్టంబన నెలకొన్న నేపథ్యంలో ట్రంప్ నుంచి ఈ ప్రకటన వెలువడటం గమనార్హం.0ooo

## బెంగళూరులో వాన బీభత్సం..

బెంగళూరు నగరంలో బుధవారం సాయంత్రం కురిసిన భారీ వర్షం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఉరుములు, మెరుపుల, వడగళ్లతో కూడిన వానకు శివాజీనగర్‌లోని ప్రభుత్వ బౌరింగ్ ఆసుపత్రి ప్రహరీ గోడ కూలిపోవడంతో ఏడుగురు దుర్మరణం పాలయ్యారు. మరో 11 మంది గాయపడ్డారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.ప్రమాద వార్త తెలియగానే ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదంలో ఏడుగురు మరణించినట్లు ఆయన కార్యాలయం ధృవీకరించింది. శిథిలాల కింద చిక్కుకున్న వారిలో 11 మందిని రక్షించి, అదే ఆసుపత్రిలోని ఐసీయూలో చేర్పించి చికిత్స అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మృతుల్లో ముగ్గురు చిన్నారులు, ఇద్దరు మహిళలు ఉన్నారు. బాధితులంతా ఆసుపత్రి సమీపంలో ఉండే వీధి వ్యాపారులని ప్రాథమిక సమాచారం. వేసవి సెలవులు కావడంతో చిన్నారులు తమ తల్లిదండ్రులతో పాటు అక్కడికి వచ్చినట్లు తెలుస్తోంది.స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే రిజ్వాన్ అర్షద్ మాట్లాడుతూ.. ఈ ఘటన తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. ఇది చాలా పాత గోడ అని, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కూడా ఈ ఘటనపై స్పందించారు. తాను వెంటనే బెంగళూరుకు తిరిగి వచ్చి ఘటనా స్థలాన్ని సందర్శిస్తానని తెలిపారు.బుధవారం సాయంత్రం గంటకు పైగా కురిసిన కుండపోత వర్షానికి నగరం అతలాకుతలమైంది. బనశంకరి మెట్రో స్టేషన్‌లోకి వర్షపు నీరు చేరి టికెట్ కౌంటర్ ఏరియా జలమయమైంది. నగర వ్యాప్తంగా సుమారు 50 చెట్లు నేలకూలడంతో పలుచోట్ల వాహనాలు దెబ్బతిన్నాయి. పోలీస్, అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు.

## రిటైర్డ్ ఉద్యోగులకు తీపి కబురు

### బకాయిల చెల్లింపులకు వేయికోట్ల విడుదల

### ఉత్తర్వులు జారీ చేసిన ఆర్థిక శాఖ

ఇటీవల కేబినేట్‌లో తీసుకున్న నిర్ణయం మేరకు తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా తొలివిడతలో బుధవారం వేయికోట్లను ఆర్థికశాఖ విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టమైన ఆదేశాల మేరకు, ఉద్యోగుల పెండింగ్ బకాయిల కోసం రూ. 1000 కోట్ల నిధులను ప్రభుత్వం బుధవారం విడుదల చేసింది. ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా ఈ మేరకు నిధుల విడుదల చేయటం జరిగింది. గత ఏడాది ఉద్యోగ సంఘాలతో జరిగిన చర్చల సందర్భంగా ప్రభుత్వం నెలకు రూ. 700 కోట్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చింది. ఆ ప్రకారంగా మార్చి 2026 వరకు ప్రతినెల ఉద్యోగులకు ఇచ్చిన మాటను ప్రభుత్వం అమలు చేసింది. అయితే, ఉద్యోగుల ఆర్థిక అవసరాలను, వారు పడుతున్న ఇబ్బందులను స్వయంగా గమనించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఈ ఆర్థిక సంవత్సరం నుంచి ఆ మొత్తాన్ని రూ. 1000 కోట్లకు పెంచాలని నిర్ణయించారు. ఇందులో భాగంగానే ఏప్రిల్ నెలకు సంబంధించిన వెయ్యి కోట్ల రూపాయలను యుద్ధ ప్రాతిపదికన విడుదల చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల జీపీఎఫ్ బకాయిలను సర్కార్ చెల్లించింది. దీంతో 2025 అక్టోబర్ వరకు బకాయిలను ప్రభుత్వం క్లియర్ చేసింది. గతంలో ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు ఇప్పటివరకు ప్రతి నెల ఉద్యోగుల బకాయిల కోసం ప్రభుత్వం రూ.700 కోట్ల చొప్పున చెల్లిస్తూ వస్తోంది. ఏప్రిల్ బకాయిల చెల్లింపులను రూ.700 కోట్ల నుంచి రూ.1000 కోట్లకు పెంచింది. మిగిలిన ఉద్యోగులకు సంబంధించి త్వరలోనే నెలకు వెయ్యి కోట్ల చెప్పున విడుదల చేస్తూ బకాయిలన్నింటీని క్లియర్ చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. ఉద్యోగుల మెడికల్ బిల్లులను కూడా ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా ప్రభుత్వం చెల్లిస్తోంది. అక్టోబర్ 2025 వరకు పెండింగ్‌లో ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలన్నింటినీ ఈ నిధులతో పూర్తిగా క్లియర్ చేశారు. తమ పదవీ విరమణ ప్రయోజనాల కోసం ఎదురుచూస్తున్న వేలాది మంది సీనియర్ సిటిజన్లకు ఇది గొప్ప ఊరటనిచ్చే అంశం. ఉద్యోగుల ఆరోగ్య అవసరాలకు సంబంధించి మెడికల్ బిల్లులను ఒక్క రోజు కూడా ఆలస్యం చేయకుండా, ప్రాధాన్యత క్రమంలో ఎప్పటికప్పుడు చెల్లించాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ప్రస్తుతం మెడికల్ బిల్లుల చెల్లింపులు అత్యంత వేగంగా జరుగుతున్నాయి. ఉద్యోగుల ఆరోగ్య భద్రత విషయంలో రాజీ పడకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్క రోజు కూడా జాప్యం లేకుండా మెడికల్ బిల్లుల చెల్లింపులు రెగ్యులర్ గా జరిగేలా యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఉపముఖ్యమంత్రి చొరవతో పెద్ద మొత్తంలో నిధులు విడుదల కావడం పట్ల ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.

## ఆకివీడు రామాలయ కేసు

## డిస్పోజ్ చేసిన హైకోర్టు

ఆకివీడు రామాలయంపై వేసిన పిల్‌ను ఏపీ హైకోర్టు డిస్పోజ్ చేసింది. ఇదే అంశంపై ఇప్పటికే హైకోర్టులో మరో బెంచ్ ముందు రిట్ పిటిషన్‌తో పాటు కోర్టుధిక్కరణ పిటిషన్ కూడా పెండింగ్‌లో ఉన్నాయని కోర్టు తెలిపింది. అక్కడే తేల్చుకోవాలని హైకోర్టు ధర్మాసనం తేల్చిచెప్పింది. ఈ పిల్‌ను ముందుగా డిస్మిస్ చేస్తామని హైకోర్టు చెప్పగా.. పిల్ తరఫున హాజరైన న్యాయవాది శ్రవణ్ కుమార్ డిస్పోజ్ చేయాలని అభ్యర్థించారు. దీంతో పిల్‌ను డిస్పోజ్ చేస్తున్నట్లు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ ధర్మాసనం ప్రకటించింది.

## తెలుగుదేశం కార్యవర్గ ప్రమాణ కార్యక్రమం

తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పొలిట్ బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీల సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేష్ బాధ్యతలు స్వీకరించారు. పార్టీ అధినాయకత్వం పాత, కొత్త నాయకుల కలయికతో కమిటీలను ఏర్పాటు చేయడం ప్రత్యేకతగా నిలిచింది. టీడీపీ చరిత్రలో తొలిసారిగా మండల, క్లస్టర్ స్థాయి నేతలకు కూడా పొలిట్ బ్యూరోలో చోటు కల్పించడం విశేషంగా మారింది. 'కార్యకర్తే అధినేత' అనే నినాదాన్ని నిజం చేస్తూ, కష్టపడి పని చేసిన నాయకులకు కమిటీల్లో ప్రాధాన్యం ఇచ్చారు. 44 ఏళ్ల పార్టీ చరిత్రలో కూడా కొత్త ఉత్సాహం కనిపించేలా టీడీపీ హైకమాండ్ కమిటీలను నియమించింది. సీనియర్ నాయకుల అనుభవాన్ని, జూనియర్ నాయకుల దూకుడును సమపాళ్లలో కలిపి కమిటీలను రూపొందించారు. ఈ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అలాగే మంగళగిరి క్లస్టర్ ఇన్చార్జ్ గుత్తికొండ ధనుంజయ్, గజపతినగరం మండల పార్టీ అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి కూడా హైలెట్‌గా నిలిచారు. గతంలో సోషల్ మీడియాలో చురుకుగా పని చేసిన పలువురికి కూడా కొత్త కమిటీల్లో అవకాశం ఇవ్వడం గమనార్హం. ఎన్టీఆర్, చంద్రబాబు అధ్యక్షులుగా ఉన్న కాలంలోలాగే, ఈసారి కూడా సీనియర్ నేతలు యనమల రామకృష్ణుడు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి కీలక బాధ్యతల్లో కొనసాగు తున్నారు. ఈ కొత్త కార్యవర్గంతో టీడీపీకి మరింత బలం చేకూరుతుందని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

## బెంగాల్‌లో ముగిసిన చివరి దశ పోలింగ్...

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల 2026 తుది సమరం ముగిసింది. రాష్ట్రంలోని 142 నియోజకవర్గాలకు రెండో మరియు చివరి విడత పోలింగ్ బుధవారం ఉదయం 7 గంటలకు ప్రారంభమై సాయంత్రం 6 గంటలకు ముగిసింది. అప్పటికే క్యూలైన్లలో ఉన్నవారికి ఓటేసే అవకాశం కల్పించారు. కాగా, నేటి పోలింగ్ సందర్భంగా కొన్ని ప్రాంతాల్లో చెదురుమదురు ఘర్షణలు జరిగాయి. ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. సాయంత్రం 5 గంటల సమయానికి ఏకంగా 89.90 శాతం పోలింగ్ నమోదవడం విశేషం. ఇది ప్రజాస్వామ్యంపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని సూచిస్తోంది. ఈ ఎన్నికల ఫలితాలతో తృణమూల్ కాంగ్రెస్, బీజేపీల భవితవ్యం తేలనుంది.తృణమూల్ కాంగ్రెస్‌కు సాంప్రదాయకంగా బలమైన దక్షిణ బెంగాల్, కోల్‌కతా ప్రాంతాల్లో ఈ ఎన్నికలు కీలకంగా మారాయి. 2021లో ఈ 142 స్థానాల్లో టీఎంసీ 123 సీట్లు గెలుచుకోవడంతో, ఈసారి కూడా అదే ఆధిక్యాన్ని నిలబెట్టుకుంటుందా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎన్నికల సంఘం పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. 2,400 కంపెనీలకు పైగా కేంద్ర సాయుధ పోలీసు బలగాలను మోహరించింది.

**భబానీపూర్‌పైనే అందరి దృష్టి** ఈ ఎన్నికల్లో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న నియోజకవర్గం భబానీపూర్. ఇక్కడ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై బీజేపీ అభ్యర్థిగా సువేందు అధికారి పోటీ చేస్తున్నారు. దీంతో ఈ స్థానంలో హోరాహోరీ పోరు నెలకొంది. వీరితో పాటు టీఎంసీ మంత్రులు ఫిర్హాద్ హకీమ్, అరూప్ బిస్వాస్, శశి పాంజా వంటి ప్రముఖులు కూడా తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. అభిషేక్ బెనర్జీ, మిథున్ చక్రవర్తి, మహువా మొయిత్రా వంటి ప్రముఖ నేతలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**ఘర్షణలు, ఆరోపణలు** ఎన్నికల సందర్భంగా నదియా జిల్లాలోని చాప్రా, శాంతిపుర్, భాంగర్, హూగ్లీలోని ఖానాకుల్ వంటి ప్రాంతాల్లో టీఎంసీ, బీజేపీ కార్యకర్తల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. కొన్నిచోట్ల ఈవీఎంలలో సాంకేతిక సమస్యలు తలెత్తాయని ఆరోపణలు వచ్చాయి. మరోవైపు, కేంద్ర సాయుధ బలగాలు, ఎన్నికల పరిశీలకులు బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, బయటి వ్యక్తులు పోలింగ్ బూత్‌లలోకి చొరబడుతున్నారని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర ఆరోపణలు చేశారు. అదే సయయంలో, ప్రజలు, ముఖ్యంగా మహిళలు, యువత ఎలాంటి భయాలకు తావివ్వకుండా రికార్డు స్థాయిలో ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.

## నేడే ఏపీ టెన్త్ ఫలితాలు .

ఏపీలో పదో తరగతి పరీక్ష ఫలితాల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులకు ముఖ్యమైన అప్‌డేట్. పదో తరగతి పరీక్ష ఫలితాలు రేపు (ఏప్రిల్ 30) ఉదయం 11 గంటలకు విడుదల కానున్నాయి. ఈ విషయాన్ని రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తన ఎక్స్ ఖాతా ద్వారా అధికారికంగా ప్రకటించారు. ఫలితాలను సులువుగా తెలుసుకునేందుకు ప్రభుత్వం పలు మార్గాలను అందుబాటులోకి తెచ్చింది. విద్యార్థులు తమ ఫలితాలను తీవంబశ్రీం.ఎంవ.ఖజూ.స్త్రశీజ.ఱఅ అనే అధికారిక వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. వీటితో పాటు మనమిత్ర వాట్సాప్ నంబర్ 9552300009కు 'హాయ్' అని సందేశం పంపడం ద్వారా కూడా ఫలితాలను పొందవచ్చని మంత్రి లోకేశ్ తెలిపారు. అలాగే, లీప్ యాప్ ద్వారా కూడా రిజల్ట్స్ తెలుసుకోవచ్చని ఆయన సూచించారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ స్కూల్ లాగిన్ ద్వారా నేరుగా మార్కుల మెమోలను డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయం కల్పించారు.

## ఐదు రాష్ట్రాల్లో విజయంతో హ్యాట్రిక్

ప్రజలంతా ఉత్సాహంతో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. మే 4న ఐదు రాష్ట్రాల్లో బీజేపీ గెలిచి హ్యాట్రిక్ సాధించనుందని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని హార్దోయిలో 'గంగా ఎక్స్‌ప్రెస్‌వే'ను ప్రధాని బుధవారంనాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన బెంగాల్‌లో జరుగుతున్న పోలింగ్‌ను ప్రస్తావించారు. 'బెంగాల్‌లో ప్రస్తుతం రెండో విడత పోలింగ్ జరుగుతోంది. ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నట్టు తెలుస్తోంది. మొదటి విడతలో మాదిరిగానే ప్రజలు పెద్దఎత్తున ఓటింగ్‌లో పాల్గొంటున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద భారీ క్యూలు కనిపిస్తున్న ఫోటోలు సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. గత ఆరేడు దశాబ్దాల్లో ఎవరూ ఊహించని విధంగా భయరహిత వాతావరణంలో ఓటింగ్ జరుగుతోంది. ఓటింగ్ ముగియడానికి మరికొద్ది గంటలే ఉన్నాయి. ప్రజలు ఇదే ఉత్సాహంతో ప్రజాస్వామ్య పండుగలో పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరుతున్నాను అని మోదీ అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, గుజరాత్ మున్సిపల్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన బీజేపీ ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లోనూ గెలిచి హ్యాట్రిక్ సాధించనుందని ప్రధాని ధీమా వ్యక్తం చేశారు.

మే 4న ఫలితాలతో అభివృద్ధి భారత్ సంకల్పానికి మరింత బలం చేకూరనుందని చెప్పారు. 594 కిలోమీటర్ల పొడవైన 'గంగా ఎక్స్‌ప్రెస్‌వే'ను బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆధిత్యనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. గంగా మాత ఆశీర్వాదంతో ఎక్స్‌ప్రెస్‌వే ప్రాజెక్ట్ సాకారమైందని అన్నారు. గంగా ఎక్స్‌ప్రెస్‌వేను యూపీ అభివృద్ధికి కొత్త జీవన రేఖగా ఆయన అభివర్ణించారు. పశ్చిమ బెంగాల్‌లో భారీ ఆధిక్యంతో బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాగా, సుమారు 36,230 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో గంగా ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం జరిగింది. భారతదేశపు అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు ప్రాజెక్టులలో గంగా ఎక్స్‌ప్రెస్‌వే కూడా ఒకటి. ఉత్తరప్రదేశ్‌లో అత్యంత పొడవైన ఎక్స్‌ప్రెస్‌వే ఇదే కావటం విశేషం. గంగా ఎక్స్‌ప్రెస్‌వే ఆరు లైన్‌ల యాక్సెస్-కంట్రోల్డ్ కారిడార్. 8 లైన్ల వరకు విస్తరించుకునే అవకాశం ఉంది. 12 జిల్లాల గుండా.. మీరట్ నుంచి ప్రయాగ్‌రాజ్ వరకు ఈ ఎక్స్‌ప్రెస్‌వే విస్తరించి ఉంది. ఇది కేవలం ఒక రహదారిగానే కాకుండా.. పారిశ్రామిక, లాజిస్టిక్స్, అభివృద్ధి కారిడార్‌గా పనిచేయాలనే భారీ లక్ష్యంతో రూపొందించబడింది. గంగా ఎక్స్‌ప్రెస్‌వేలోని నాలుగు సెక్షన్లలో మూడింటిని అదానీ గ్రూప్ నిర్మించింది. గంగా ఎక్స్‌ప్రెస్‌వే కారణంగా మీరట్, ప్రయాగ్‌రాజ్ మధ్య ప్రయాణ సమయం భారీగా తగ్గనుంది. మీరట్ నుంచి ప్రయాగ్‌రాజ్‌కు ప్రయాణించాలంటే.. 11-12 గంటల సమయం పడుతోంది. గంగా ఎక్స్‌ప్రెస్‌వే అందుబాటులోకి వస్తే ప్రయాణ సమయం 6 గంటలకు తగ్గుతుంది.

# హైకోర్టు ఏజీపీ ల గౌరవ వేతనం 25 శాతం పెంపు

**రూ.44,000 నుండి రూ.55,000 కు పెంచుతూ సీఎం నిర్ణయం**

**జిల్లా కోర్టుల్లో జీపీ లు, ఏజీపీలకు కూడా పెంచే ప్రతిపాదన**

**రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**



అమరావతి. ఏప్రిల్ 29. (నంది పత్రిక ):రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం హైకోర్టులో పనిచేస్తున్న ఏజీపీల ( అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్లు) గౌరవ వేతనాన్ని 25 శాతం పెంచుతూ సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అమరావతిలో బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.హైకోర్టు ఏజీపీలకు ప్రస్తుతం ఇస్తున్న వేతనం మొత్తం రూ.44,000 నుండి రూ.55,000 కులి పెంచుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. వీరితోపాటు జిల్లా కోర్టుల్లో పనిచేస్తున్న జీపీలు, ఏజీపీలకు కూడా వేతనాన్ని పెంచేందుకు ప్రతిపాదనలు పంపవలసిందిగా సియం ఆదేశించినట్లు మంత్రి ఫరూక్ వెల్లడించారు.రాష్ట్రంలో 86 మంది దాకా ఏజీపీలు ఉన్నారని, వారి గౌరవ వేతనం పెంపుతో ప్రభుత్వం పై సంవత్సరానికి రూ. 1,13,52,000/- అదనపు భారం పడుతుందని మంత్రి తెలిపారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్నా లా ఆఫీసర్ల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ పెంపుదల చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రి ఫరూక్ ధన్యవాదాలు తెలిపారు. గౌరవ వేతనం పెంపుదలకు కృషి చేసిన న్యాయ శాఖ కార్యదర్శి ప్రతిభా దేవి ని అభినందిస్తూ జిల్లా కోర్టుల్లో జీపీలు, ఏజీపీలకు కూడా గౌరవ వేతనం పెంపుదలను వర్తింప చేయడానికి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఫరూక్ ఆదేశించారు.

# శిరివెళ్ళ మెట్ట హైవేపై రోడ్డు భద్రత బస్సు యాత్ర కార్యక్రమం

**రవాణా శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం**

**సంయుక్తంగా పాల్గొన్న ఆర్టీవో , నేషనల్ హైవే , పోలీసు అధికారులు**

**ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు చైతన్యం కల్పించిన అధికారులు**




శిరివెళ్ళ :(నంది పత్రిక) మెట్ట నేషనల్ హైవే వద్ద రోడ్డు ప్రమాదాల నివారణకు రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత - బస్సు యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆర్టీవో అధికారులు , నేషనల్ హైవే అధికారులు , ఆళ్లగడ్డ డీఎస్పీ శ్రీనివాసరావు , సీఐ డి. రాము , ఎస్సై మధుసుధన్ , పీరయ్య లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా బస్సు యాత్ర ద్వారా శిరివెళ్ళ మెట్ట నేషనల్ హైవే వెంట ప్రయాణిస్తున్న వాహనదారులకు , ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని , హెల్మెట్ , సీట్ బెల్ట్ ధరించడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చని అధికారులు సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం , అధిక వేగంతో ప్రయాణించడం వంటి నిర్లక్ష్యపు చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు. డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ప్రజల సహకారం అత్యంత కీలకమని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని చెప్పారు. ఆర్టీవో అధికారులు కూడా వాహనదారులకు పలు సూచనలు చేస్తూ , భద్రతే ప్రధానం అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో భాగంగా అవగాహన పోస్టర్లు , పత్రికలు పంపిణీ చేసి , రోడ్డు భద్రతపై వివరించారు. నేషనల్ హైవే అధికారులు రహదారులపై భద్రతా చర్యలను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.అలాగే ఈ బస్సు యాత్రకు స్థానిక ప్రజల నుండి మంచి స్పందన లభించింది.

# బండి ఆత్మకూరులో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ



బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 29 : ప్రకృతి వ్యవసాయం చేసేందుకు రైతులను ప్రోత్సహించాలని బండి ఆత్మకూరు మండలం వ్యవసాయ అధికారి పవన్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో రైతు సేవ కేంద్రం సిబ్బందికి ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ఫ్రీ మాన్సూన్,డ్రై సోయింగ్,హాఫ్ మూన్ మోడల్స్, ఏ గ్రేడ్ మోడల్ గురించి అవగాహన కల్పించి, ఫ్రీ మాన్సూన్ డ్రై షోయింగ్ విధానంలో వర్షాభాగం పరిస్థితులు ఉన్నప్పుడు ప్రధాన పంటలకు సంబంధించిన విత్తనాలను బయోడైవర్సిటీకి సంబంధించిన విత్తనాలు బీజామృతం, బంకమన్ను పొడి, ఘన జీవామృతం బూడిదలతో లేపనం చేసి విత్తడం జరుగుతుందని తెలిపారు. దీనివల్ల విత్తనాలు మొలకెత్తి గుణం దెబ్బతినకుండా తొలకరి వర్షాలు పడినప్పుడు విత్తనాలు మొలకెత్తడం జరుగుతుందని అన్నారు. సంవత్సరం పొడుగునా పంటలతో భూమి కప్పి ఉంచడం జరుగుతుంది అని ఆఫ్ మూన్ మోడల్ వలన భూమి కోత కు గురికాకుండా వర్షపు నీరు నిల్వ ఉంచడం జరుగుతుందని ఏవో పేర్కొన్నారు. ప్రస్తుతం వ్యవసాయ రంగం అధిక దిగుబడులు అధిక ఆదాయం కోసం రసాయనాలు, పురుగుమందులు, విచక్షణారహితంగా వాడటం వలన భూములు నిసారమై చౌడు భూములుగా మారుతున్నాయని అన్నారు. భూమిలో పోషకాలు, సూక్ష్మజీవులు కనుమరుగవుతున్నాయని భూమి సారవంతం లేక పంటలు దిగుబడులు తగ్గుతున్నాయి అని, ఖర్చులు కూడా ఎక్కువ అవుతున్నాయని అన్నారు. రసాయనక ఎరువుల వాడకం వల్ల జరిగే నష్టాలు గురించి రైతులకు తెలియజేయాలని, అన్ని రకాల పంటల పైన పురుగుమందులు వాడటం వల్ల వాటి ద్వారా వచ్చే ఆహార ఉత్పత్తులు, విషపూరిమితమైనవి తినడం వల్ల అనేక రోగాలకు గురి అవుతున్నామని పేర్కొన్నారు. వీటిని సేంద్రియ పద్ధతిలో ప్రతి రైతు ఆరోగ్యవంతమైన పంటలు పండించుకోవడానికి రైతులకు అవగాహన కల్పించాలని ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి సూచించారు. అందులో భాగంగా నవధాన్యాలు భూముల్లో వేయడం వల్ల వాటి ప్రయోజనాలు పురుగుమందుల స్థానంలో కషాయాలు, ద్రావణాలు వాడాలని భూసారానికి చెరువు మట్టి, పచ్చి రొట్టె పైర్లు ఘన జీవామృతం ద్రవ జీవామృతం, కంపోస్ట్ ఎరువులు బయో ఫెర్టిలైజర్స్ వాడించాలని సూచించారు. మండలంలో ప్రకృతి వ్యవసాయ మండలం ఇన్చార్జి ఆశీర్వాదం వారి సిబ్బందితో విత్తన కూలికలను తయారు చేసే విధానాలను



ప్రత్యక్షంగా చూపించారు. వాటి ఉపయోగాలను గురించి తెలియజేశారు. పీఎండిఎస్ కిట్లు లో గల 31 రకాల పంటల విత్తనాలను చూపించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ రైతులు అనుభవాలను తెలుసుకోవడం జరిగింది. రైతులకు కావాల్సిన 31 రకాల విత్తనాలతో పీఎండిఎస్ కిట్లు ఈ ర్నపాడు బీఆర్సీ సెంటర్ నందు అందుబాటులో ఉన్నాయని ఏవో తెలియజేశారు. ఎర్నపాడు బయో ఇన్పుట్స్ సెంటర్ ద్వారా రైతులకు కావలసిన అన్ని రకాల ఇన్పుట్స్ అందుబాటులో లభిస్తాయి కనుక గ్రామాలలో రైతులు అందరి చేత ప్రకృతి వ్యవసాయం చేయించాలని సిబ్బందికి విజ్ఞప్తి చేశారు. శిక్షణ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది లక్ష్మయ్య హిమబిందు అన్ని రైతు సేవా కేంద్రాల సిబ్బంది సుహాసిని, శ్రీనివాసరెడ్డి, రామకృష్ణ,అర్పిత్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శివకుమార్,మహేంద్ర, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల బకాయిలు వెంటనే చెల్లించాలి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. బాబా ఫకృద్దీన్ డిమాండ్**



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 29. (నంది పత్రిక ):నంద్యాల మండలం చాబోలు గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న కూలీల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేసి, వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. బాబా ఫకృద్దీన్ డిమాండ్ చేశారు. బుధవారం చాబోలు గ్రామంలో ఉపాధి పనులు జరుగుతున్న ప్రాంతానికి వెళ్లిన ఆయన, కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్.బాబా ఫకృద్దీన్ మాట్లాడుతూ, ఎండలు తీవ్రమవుతున్నా పని ప్రదేశాల్లో కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని ఉపాధి అధికారులు కూలీలకు తాగునీరు, నీడ కోసం టెంట్లు, ప్రథమ చికిత్స కిట్లు వంటి కనీస వసతులు స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్లు ఖర్చు పెట్టాలని చెప్పడం దారుణమన్నారు.క్షేత్రస్థాయిలో కష్టపడుతున్న కూలీలకు ఇచ్చే వేతనం ఏమాత్రం సరిపోవడం లేదని, పెట్రోలు డీజిల్ నిత్యావసర ధరలు పెరిగిన అనుగుణంగా ఉపాధి కూలీల కనీస వేతనాన్ని 700 రూపాయలకు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నెలల తరబడి వేతనాలు రాక కూలీలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు స్పందించి పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేసి బ్యాంకులో జమ చెల్లించాలని . కూలీల సమస్యలను పరిష్కరించకుంటే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, పెద్ద సంఖ్యలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# పంటపొలాల్లో జీవామృతం,ఘనజీవామృతం సాగుతో అధిక లాభాలు.





నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 29 ( నంది పత్రిక ) రైతులు పంట పొలాల్లో ఆవు మూత్రం, పేడ తో తయారుచేసిన జీవామృతం,ఘన జీవామృతం తో పంటలు పండిస్తే అధిక లాభాలు వస్తాయని వ్యవసాయ అధికారి ప్రసాద రావు పేర్కొన్నారు. నంద్యాల వ్యవసాయ అధికారి ప్రసాదరావు మాట్లాడుతూ మండలములోని రైతు సేవా కేంద్రాల సిబ్బందికి, వ్యవసాయ విస్తరణ అధికారులకు 28.04.26 మరియు 29.04.26 వ తేదీ లలో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల పై శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా వివిధ పంటల సాగు విధానాలు, రసాయన ఎరువులు మరియు పురుగు మందులు వాడకం తగ్గించి నాటి ఆవు యొక్క మూత్రం, పేడ తో తయారు చేసిన జీవామృతం, ఘనజీవామృతం, ప్రకృతి లో లభించే సహజ పదార్థాలతో తయారు చేసిన వివిధ కాషాయలతో సాగు విధానాలు గురించి సిబ్బందికి అవగాహన కల్పించడం జరిగినది. పి.ఎం.డి.ఎస్ కిట్ల ఉపయోగాలను వివరించడం జరిగినది. ప్రకృతి వ్యవసాయంలో భాగంగా వివిధ రకాల పంటలకు సంబంధించిన అనగా 25 నుంచి 30 రకాల విత్తనాలను ఒక కిట్ లాగా తయారు చేసి రైతులకు అందించి, తొలకరి వర్షాలు కురిసిన వెంటనే పొలాల్లో విత్తుకోవాలని రైతులకు సూచించాలని రైతు సేవా సిబ్బందికి చెప్పడం జరిగినది. ఈ విధంగా చేయుట వలన భూమి నిరంతరం పచ్చదనంతో కప్పబడి , తదుపరి వర్షాకాలంలో సాగు చేసే పంటలకు సేంద్రీయ ఎరువుగా ఉపయోగపడుతుందని, అలాగే భూమిలో సూక్ష్మజీవుల సంఖ్య వృద్ధి చెందుతుందని, భూమి నీటిని నిలుపుకునే సామర్థ్యం పెరుగుతుందని అలాగే మొక్కలకు అవసరమైన అన్ని పోషకాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ ఖరీఫ్ కాలంలో రాబోవు ఎల్నినో ప్రభావాన్ని పంటలు తట్టుకోగలవని, కావున రైతులు తప్పనిసరిగా ఈ పద్ధతిని ఆచరించే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. తర్వాత పాండురంగాపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా సాగు చేసిన పంటలను వ్యవసాయ శాఖ సిబ్బంది సందర్శించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది భాష, ప్రభావతి, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొనటం జరిగినది.

# ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు నాణ్యమైన విద్య




మహానంది ఏప్రిల్ 29 (నంది పత్రిక ):- ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందని హెచ్ఎం చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మహానంది మండల కేంద్రం తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అడ్మిషన్ల ప్రారంభం కోసం పుట్టుపల్లి, అబ్బీపురం గ్రామాలలో ఇంటింటికి ఉపాధ్యాయ బృందం సందర్శించి పాఠశాల కరపత్రాలను పంపిణీ చేశారు.ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే మీ పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఉచిత విద్య 3 వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు పూర్తిగా ఆంగ్ల భాషలో విద్యను బోధించడం జరుగుతుందన్నారు.ప్రతి విద్యార్థికి పాఠ్యపుస్తకాలు మరియు నోటు పుస్తకాలు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు.సంవత్సరానికి గ్రామ పెద్దల నుంచి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించడం జరుగుతుందన్నారు.పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు హనుమంతు సారధ్యంలో మే 1 తేదీ నుంచి స్పోకెన్ ఇంగ్లీష్ మరియు డ్రాయింగ్ యందు ప్రత్యేకమైన తరగతులు పాఠశాల యందు ఉదయం 8:30 నుంచి 11 గంటల వరకు నిర్వహించబడున్నారు.ఆసక్తి కలిగిన విద్యార్థులు పాఠశాల కార్యాలయము నందు ఈనెల 30వ తేదీ వరకు విద్యార్థుల పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు.ఈ అవకాశాన్ని ఇతర పాఠశాల విద్యార్థులకు కూడా అవకాశం కల్పించడం జరిగిందన్నారు.ఆంగ్ల ఉపాధ్యాయుడు హనుమంతు మాట్లాడుతూ విశాలమైన ఆట స్థలము ఆధునిక బోధనా పద్ధతులు డిజిటల్ క్లాస్ రూమ్, ప్రత్యేకమైన సైన్స్ ల్యాబ్లు, క్రీడా సాంస్కృత కార్యక్రమాలు పర్యావరణ పరిరక్షణ పాఠశాలల్లో జరుగుతాయన్నారు.అందువలన ప్రభుత్వ బడి మాత్రమే ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్యా అందిస్తుందని, గ్రామస్తులకు వివరించారు.ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలే మీ పిల్లల తొలి ఎంపిక చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రసాద్, అల్తాఫ్ ,వెంకటరమణ ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# శభాష్... లోకేశ్ వర్కింగ్ స్టయిల్ ను అభినందించిన సీఎం చంద్రబాబు

తెలుగుదేశం పార్టీలో నూతనోత్సాహం నింపుతూ, భవిష్యత్ కార్యాచరణకు స్పష్టమైన సంకేతాలిస్తూ పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేశ్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, లోకేశ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. "శభాష్ లోకేశ్" అంటూ ఆయన పనితీరును కొనియాడారు. కేవలం పర్మిషన్లతో కాదని, పనితోనే పదవులు వస్తాయని నిరూపించారని ప్రశంసించారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ సభ అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చంద్రబాబు... పొలిట్ బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులతో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ లోకేశ్ ప్రతిభ, పట్టుదలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ప్రతిపక్షంలో ఉన్నప్పుడు లోకేశ్ అత్యంత కీలక పాత్ర పోషించారు. కార్యకర్తలను నిరంతరం చైతన్యవంతం చేశారు. అధికారంలోకి వచ్చాక పార్టీని మరింత ముందుకు నడిపిస్తున్నారు. కార్యకర్తల సంక్షేమం నుంచి శిక్షణా తరగతుల వరకు అన్ని బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. 20 లక్షల ఉద్యోగాల హామీని నెరవేర్చేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఈరోజు ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు ఏపీ వైపు చూస్తున్నాయంటే దానికి లోకేశ్ కృషే కారణం. ఆయన సమర్థతను గుర్తించే వర్కింగ్ ప్రెసిడెంట్ అనే అత్యున్నత బాధ్యతను అప్పగించాం. ఇది పదవి కాదు, బాధ్యత" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

**నూతన కమిటీ కూర్పుపై చంద్రబాబు వ్యాఖ్యలు** కొత్త కార్యవర్గ కూర్పుపై మాట్లాడుతూ, ఎన్నో సమీకరణాలను పరిగణనలోకి తీసుకున్నామని తెలిపారు. "సీనియార్టీ, సిన్సియార్టీ, సోషల్ రీ-ఇంజనీరింగ్ ఆధారంగా ఈ కమిటీలను ఏర్పాటు చేశాం. సీనియర్ల అనుభవాన్ని గౌరవిస్తూనే, యువతకు, కొత్తవారికి అవకాశాలు కల్పించాం. కష్టపడి పనిచేసిన వారికే పట్టం కట్టాం. పార్టీ చరిత్రలో తొలిసారిగా ఒక మండల పార్టీ అధ్యక్షురాలికి, క్లస్టర్ ఇన్‌చార్జికి పొలిట్ బ్యూరోలో స్థానం కల్పించి 'కార్యకర్తే అధినేత' అనే నినాదాన్ని నిజం చేశాం. మహిళలకు పెద్దపీట వేశాం" అని వివరించారు.

# జర్నలిస్ట్ హత్యపై ఆగ్రహం నిందితులకు కఠిన శిక్షల డిమాండ్

వెలుగోడు, ఏప్రిల్ 29 (నంది పత్రిక): చిత్తూరు జిల్లా వి.కోటలో ఆంధ్రజ్యోతి విలేకరి జగన్మోహన్ రెడ్డి హత్య ఘటనపై వెలుగోడు మండలంలో జర్నలిస్టులు ఆగ్రహం వ్యక్తం చేశారు. హత్యకు గురైన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాసులు గౌడ్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే జిల్లా నాయకుడు రఘురాముడు, తాలూకా నాయకుడు సుల్తాన్ మాట్లాడుతూ జర్నలిస్టు జగన్మోహన్ రెడ్డి హత్య అత్యంత దారుణమని పేర్కొన్నారు. హత్యకు కారణమైన వారిని మాత్రమే కాకుండా, ప్రోత్సహించిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల శ్రీగంధం మాఫియాపై జగన్మోహన్ రెడ్డి రాసిన వార్తల కారణంగానే ఈ హత్య జరిగి ఉండొచ్చని అనుమానాలు వ్యక్తం చేశారు. అందువల్ల ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి నిజానిజాలు బయటపెట్టాలని అన్నారు.టిడిపి మండల కార్యదర్శి వెంకటరమణ, ఎస్‌డిపిఐ నాయకుడు షఫీ మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు, హత్యలు జరగడం ఆగడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేసే జర్నలిస్టులపై ఇలాంటి దాడులు జరగడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ఎవరైనా సరే నేరానికి పాల్పడితే కఠినంగా శిక్షించాలని.ఈ నిరసనకు టిడిపి, ఎస్‌డిపిఐ నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో జర్నలిస్టులు చాంద్ బాషా, హరి ప్రసాద్, షంషుద్దీన్, చంద్రశేఖర్, శివశంకర్,సాబీర్ హుస్సేన్, నూరుల్లా బాషా, నజీర్ అహమ్మద్ ఉన్నారు. అలాగే సీఐటీయూ నాయకుడు రామాంజనేయులు, యాదవ సంఘం నాయకుడు సుబ్బరాయుడు, టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ ఖలీల్, ఎస్‌డిపీఐ నాయకులు ఇంతియాజ్, మునీర్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో సబ్ రిజిస్టర్ లేని కార్యాలయాలు ఉన్నాయా.

**నంద్యాలలో రెండు నెలలుగా సబ్ రిజిస్టర్ లేకుండా ఉన్న కార్యాలయం.**
**ఒకరు రెండు నెలలుగా,మరొకరు నెలరోజులుగా.**
**సీనియర్ అసిస్టెంట్ పర్యవేక్షణలో కార్యాలయం.**
**సబ్ రిజిస్టర్ లు లేకపోవడంతో రిజిస్ట్రేషన్ కావడం లేదా.**
**ప్రభుత్వానికి ఆదాయానికి గండి.**
**సబ్ రిజిస్టర్ లు లేకపోయినా ప్రభుత్వానికి పట్టదా.**
**నంద్యాల సబ్ రిజిస్టర్ గా రావడానికి భయపడుతున్న అధికారులు.**

**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 29 ( నంది పత్రిక )** రాష్ట్రంలో సబ్ రిజిస్టర్ లేకుండా నడిచే కార్యాలయం ఏదైనా ఉందంటే అది నంద్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయం అని చెప్పవచ్చు.నంద్యాల జిల్లా కావడంతో భూములకు రెక్కలు వచ్చాయి.స్థలాలు,ఇల్లు,వెంచర్లు కొనుగోలు,అమ్మకాలు బాగా సాగుతున్నాయి.ప్రజలు కొనుగోలు చేసిన వాటిని వారి పేరుమీద రిజిస్టర్ చేయించుకోవాలి.రిజిస్టర్ చేసుకోవాలంటే నంద్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో కొనుగోలుకు సంబంధించిన డాక్యుమెంట్స్ ఇచ్చి,ప్రభుత్వానికి చలానా కట్టాల్సివుంది.కొనుగోలుదారు లు వారి ఆస్తులు రిజిస్టర్ చేయించుకోవాలంటే తప్పనిసరిగా ఫైల్ చూసి సబ్ రిజిస్టర్ సంతకాలు చేయాలి.నంద్యాల పరిధి ఎక్కువడా ఉండడంతో ఇద్దరు రిజిస్టర్ లు ఉంటారు.గత ఆరు నెలల క్రితం వచ్చిన ఓ అధికారి అనారోగ్య కారణాల వల్ల రెండునెలల నుంచి కార్యాలయం కు రావడం లేదు.ఉన్న మరి రిజిస్టర్ గత నెల నుంచి రాకపోవడంతో రిజిస్టర్ లు నిలిచిపోయాయని ప్రజలు




పేర్కొంటున్నారు.నంద్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయం అంటేనే ఒక చరిత్ర.ఇక్కడ పనిచేసే అధికారులకు చేతినిండా పనితో పాటు చేతినిండా డబ్బులు వస్తాయనే ఆరోపణలు ఉన్నాయి.గతంలో పనిచేసిన కొందరు ఏసీబీ అధికారులకు పట్టుబడటం,ఆరోపణలతో మరో చోటుకు బదిలీ కావడం జరుగుతుంది.ప్రస్తుతం అధికారులు ఇక్కడ పని చేయాలంటేనే భయపడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. కార్యాలయంలో సిబ్బంది తక్కువగా ఉండడం,పని భారాన్ని తగ్గించుకోవడానికి ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతూ కార్యాలయంలో అనధికార వ్యక్తులతో పనిచేయించుకుంటున్నారు.ఇటీవల ఏసీబీ అధికారుల దాడుల్లో అసలు విషయం బట్టబయలైంది. కార్యాలయంలో ప్రజలకంటె డాక్యుమెంటు రైటర్స్ అధికంగా ఉన్నట్టు ఏసీబీ అధికారులు గుర్తించారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో డాక్యుమెంట్ రైటర్స్ ఉండకూడదనే నిబంధనలు ఉన్నా డాక్యుమెంట్ రైటర్స్ లేకపోతే సబ్ రిజిస్టర్ కార్యాలయాలు వెల, వెల పోతాయి అందడం వాస్తవం.సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో చిన్న పని జరగాలన్నా డాక్యుమెంట్ రైటర్స్ చెప్పినంత ఇస్తే కానీ రిజిస్టర్లు కావడం లేదనే సత్యం అందరికీ తెలిసిందే.కార్యాలయంలో అనధికార వ్యక్తులు డబ్బులు వసూళ్లు చేసి ఉన్నతాడు కారుల కు డబ్బులు పంపించిన స్క్రీన్ షాట్లు ఏసీబీ అధికారులు గుర్తించిన విషయం విదితమే.ప్రస్తుతం నంద్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఇద్దరు సబ్ రిజిస్టర్ లు లేకపోవడంతో భారం అంతా సీనియర్ అసిస్టెంట్ కనుసన్నలలో జరుగుతుంది. మరోవైపు అధికారులు లేకపోవడంతో రిజిస్టర్ లు కావడంలేదని కొందరు వాపోతున్నారు.జిల్లాలో అధికంగా ఆదాయం ఉన్న నంద్యాల సబ్ రిజిస్టర్ లు లేకపోవడంతో ప్రభుత్వానికి భారీగా గండి పడుతుంది.ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజల సమస్యలు గుర్తించి వెంటనే సబ్ రిజిస్టర్ అధికారులను నియమించాలని ప్రజలు కోరుతున్నారు.నంద్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏ పని జరగాలన్నా ఆ ముగ్గురు కీలకం అని చెప్పుకోవడం విశేషం.రిజిస్టర్ లు కాకపోవడంతో ఆ కార్యాలయాన్ని నమ్ముకున్న 30 మంది డాక్యుమెంట్ రైటర్లు,స్టాంపులు,అగ్రిమెంట్ పేపర్లు విక్రయించారు పనులు లేక ఇబ్బందులు పడుతున్నారు.లక్షల్లో అడ్వాన్సులు,వేళల్లో బాడుగలు పెట్టీ ఒక కాంప్లెక్ లో ఉన్న వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.ఇవ్వన్ని ఒక ఎత్తు అయితే ఏసీబీ అధికారులు దాడులు చేసిన ఆ కార్యాలయంలో నేటికి అనధికార వ్యక్తులు విధులు నిర్వహిస్తూ వారు చెప్పిందే వేదంగా నడుస్తుంది.

## ఆంధ్ర జ్యోతి విలేఖరిపై దాడిచేసి హత్య చేయడం అమానుషం.

**దాడిని ఖండించిన బేతంచెర్ల విలేఖర్ల సంఘం.**

**విలేఖర్లు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన -రాస్తో రోకో.**



**బేతంచెర్ల ఏప్రిల్ 29 ( నందిపత్రిక ).** చిత్తూరు జిల్లా వి.కోట మండలంఎబిఎన్ ఆంధ్రజ్యోతి విలేకరి జగన్మోహన్ రెడ్డిని దారుణంగా హత్య చేసిన నిందితులను బహిరంగంగా ఉరితీయాలని ఏపీడబ్ల్యూజేయు మండల జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు వెంకట రాముడు, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ లో భారత్ బేకరీ దగ్గర, రోడ్ పై,పలమనేరు వి.కోట ఆంధ్రజ్యోతి విలేకరి జగన్మోహన్ రెడ్డి దారుణ హత్యకు నిరసనగా ఏపీడబ్ల్యుజేయు మండల జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్ట్ వెంకట రాముడు ఆధ్వర్యంలో బేతంచెర్ల మండల జర్నలిస్టుల సంఘం, ప్రజాసంఘాలనాయకులతో రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు వెంకట రాముడు, సీనియర్ విలేకరి వెంకటేశ్వర గౌడ్, సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి భార్గవ్, జనసేన మండల నాయకులు మద్దిలేటి, సిఐటియు నాయకులు వేణుగోపాల్ లు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేసే విలేకరులపై దాడులు చేయడం అమానుషమని,తీవ్రంగా ఖండించారు. చిత్తూరు జిల్లా వి.కోట ఏబీఎన్ ఆంధ్రజ్యోతి విలేకరి జగన్మోహన్ రెడ్డిని హత్య చేసిన నిందితుడు తమిమ్ ను, హత్యకు సహకరించిన సూత్రధారులను తక్షణమే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఏపీ ప్రభుత్వం పాత్రికేయులపై భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రత్యేక చట్టం తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు మధు, సుబ్బరాయుడు, నాయుడు, సుబ్బయ్య, రాముడు, సుబ్బరాయుడు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి తిరుమలేస్.బిజెపి నంద్యాల జిల్లా కార్యదర్శి నాగమోహన్ రెడ్డి సిఐటియు నాయకులు ఎల్లయ్య, రామాంజనేయులు, జనసేన నాయకులు సత్యం, మాల మహానాడు నాయకులు మద్దిలేటి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉదయ్, సీనియర్ న్యాయవాది నందిపల్లె నారాయణ అధిక సంఖ్యలో ప్రజా సంఘాల నాయకులు,వివిధ సంఘాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పరిశుభ్రతపై ప్రత్యేక చర్యలు డీపీవో లలితా భాయి

**మహానంది ఏప్రిల్ 29 (నంది పత్రిక):–** గ్రామాల్లో పరిశుభ్రతపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని నంద్యాల జిల్లా పంచాయతీ అధికారి లలితా భాయి పేర్కొన్నారు.బుధవారం మహానంది మండలం తమ్మడపల్లె, బుక్కాపురం, అల్లినగరం, శ్రీనగరం, మహానంది గ్రామాలను స్వచ్ఛ పథంలో భాగంగా పరిశీలించారు.నంద్యాల - మహానంది రహదారిలో రోడ్డుకు ఇరువైపులా మురికి దిబ్బలు,చెత్తాచెదారం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. డిప్యూటీ ఎంపీడీవో భార్గవి లత,పంచాయతీ సెక్రెటరీ సుమాంజలి తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యవంతమైన సమాజం: డోన్ డిఎల్డి ఓ భాస్కర్ రెడ్డి



**ప్యాపిలి -నంది పత్రిక** మండల కేంద్రమైన ప్యాపిలిలో బుధవారం "స్వచ్ఛపథం" కార్యక్రమం సాగింది. గ్రామాన్ని సుందరంగా, ఆరోగ్యంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అధికారులు, పంచాయతీ సిబ్బంది నడుం బిగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పారిశు ధ్య పనుల్లో డోన్ డిఎల్ డి ఓ భాస్కర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్, ఎంఎస్ జీవో శివకుమార్ గౌడ్ స్వయంగా పాల్గొని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

**క్షేత్రస్థాయిలో పారిశుధ్య పనుల పరిశీలన** గ్రామస్తులకు ఇబ్బందికరంగా మారిన చెత్తాచెదారాన్ని తొలగించేందుకు అధికారులు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించారు. ప్యాపిలి ప్రధాన ప్రవేశ మార్గం నుండి కలచట్ల రోడ్డు వరకు ఇరువైపులా పేరుకుపోయిన వ్యర్థాలను పూర్తిగా తొలగించారు. పేరుకుపోయిన భారీ వ్యర్థాలను తరలించేందుకు రెండు ట్రాక్టర్లను వినియోగించారు.

**ఈ సందర్భంగా డిఎల్పిఓ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ** పరిసరాల పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వం అధికారుల బాధ్యత మాత్రమే కాదు.. అది ప్రతి ఒక్క పౌరుడి సామాజిక బాధ్యత అని గ్రామం పరిశుభ్రంగా ఉంటేనే అంటువ్యాధులు దరిచేరవు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి."ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ, ప్యాపిలి గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ప్లాస్టిక్ రహిత ప్యాపిలి కోసం అందరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. రోడ్లపై చెత్త వేయకూడదని, తడి-పొడి చెత్తను వేరు చేసి పంచాయతీ వాహనాలకే అందించాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పీడీఓలు సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడండి.. బిజెపి జిల్లా అధ్యక్షులు

**సంజామల ఏప్రిల్ 29నందిపత్రిక** కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా పార్టీ సభ్యులు కృషి చేయాలని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు పేర్కొన్నారు. గురువారం సంజామల మండల అధ్యక్షుడు చిన్నయ్య యాదవ్ అధ్యక్షతన పార్టీ మండల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అధ్యక్షులు అభిరుచి మధు మాట్లాడుతూ మండలం లోని ప్రధాన సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి పని చేయాలని కేంద్ర ప్రభుత్వం పథకాలు అర్హులకు అందజేయాలని, ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరణ చేయాలని ప్రతి గ్రామంలో బిజెపి జెండా ఎగురాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు.అంతకుముందు గ్రామానికి చేరుకున్న ఆయనకు పార్టీ మండల నాయకులు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున డప్పు వాయిద్యాలతో స్వాగతం పలికారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శివ కృష్ణ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల రవీంద్ర కుమార్, బెక్కెం నాగేశ్వర రెడ్డి, మండల అధ్యక్షులు హరికృష్ణ, యాదగిరి, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు



## నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాల సీజ్ ఎస్సై సురేష్



**వెలుగోడు, ఏప్రిల్ 29 (నంది పత్రిక):** ట్రాఫిక్ నిబంధనలు పట్టించుకోని వాహనదారులపై కఠిన చర్యలు తప్పవని వెలుగోడు ఎస్సై బి. సురేష్ చెప్పారు. బుధవారం పట్టణంలోని పొట్టి శ్రీరాములు సెంటర్ వద్ద పోలీసులు ఆకస్మికంగా వాహనాల తనిఖీలు చేపట్టి ఉల్లంఘించిన వారిపై చలానాలు విధించారు.

**ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సరైన** పత్రాలు లేకుండా వాహనాలు నడపడం, హెల్మెట్ లేకుండా ఉండటం వంటి ఉల్లంఘనలు అస్సలు సహించబోమని ప్రకటించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిందేనని, లేకపోతే జరిమానాలు తప్పవని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం తీవ్రమైన నేరమని తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. వేగ పరిమితులను అతిక్రమించడం, పత్రాలు లేకుండా వాహనాలు నడపడం త్రిబుల్ రైడింగ్ వంటి చర్యలకు పాల్పడితే వాహనాలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల భద్రత కోసం ఈ తనిఖీలు కొనసాగుతాయి, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని పోలీసులు సూచించారు.

## జర్నలిస్టు హత్యపై తీవ్ర ఖండన నిందితులకు కఠిన శిక్ష విధించాలి: జెడ్పీటిసి ముత్యాల ప్రసాద్



**పోరుమామిళ్ల, ఏప్రిల్ 29 (నంది పత్రిక):** చిత్తూరు జిల్లా వి.కోటలో ఆంధ్రజ్యోతి విలేకరి జగన్‌మోహన్‌రెడ్డి హత్యను కడప జిల్లా పోరుమామిళ్ల మండల జడ్పీటిసి ముత్యాల ప్రసాద్ తీవ్రంగా ఖండించారు. నడిరోడ్డుపై జర్నలిస్టును పాశవికంగా హత్య చేయడం ప్రజాస్వామ్యానికి తీవ్రమైన ముప్పని ఆయన పేర్కొన్నారు.రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసిన ఆయన, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హత్య వెనుక ఉన్న నిందితులను పోలీసులు త్వరితగతిన గుర్తించి, వారు ఎంతటి ప్రభావశీలులైనా సరే కఠినంగా శిక్షించాలని కోరారు.జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని, రాష్ట్రం మరియు జిల్లా స్థాయిలో దాడుల నివారణ కమిటీలను ఏర్పాటు చేసి పర్యవేక్షణ బలోపేతం చేయాలని సూచించారు. చివరగా, మృతుడి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం మరియు భద్రత కల్పించాలని ముత్యాల ప్రసాద్ కోరారు.

## పసురపాడు గ్రామంలో ఘనంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట ..ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఫిరోజ్



**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 29 ( నంది పత్రిక )** నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలం పసురపాడు గ్రామంలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ చీఎం ఫిరోజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్థులు,వేద పండితులు ఘణంగా స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని లోకక్షేమం కోసం ప్రార్ధనలు నిర్వహించి వేద పండితులు తీర్థప్రసాదాలు వారికీ అందజేసి ఆశీర్వచనాలు పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గోస్పాడు మండల కన్వీనర్ తులసిశ్వర్ రెడ్డి, పసురపాడు నాయకులు లింగమయ్య,ఈదా భాస్కర్, ఈదా రమేష్,వెంకటేశ్వర్లు, పేరయ్యా చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి




**మహానంది ఏప్రిల్ 29 (నంది పత్రిక):–** రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని వెలుగు కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయంపై గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు, ప్రకృతి వ్యవసాయ ఐ సి ఆర్ పి లకు 2 రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రైతులు రసాయనికేరులకు బదులుగా సేంద్రియ ఎరువులను వాడాలన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగబడులు సాధించవచ్చున్నారు.ప్రకృతి వ్యవసాయం సిబ్బంది సిసింద్రీ మరియు అంజనమ్మ మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం వలన వాతావరణంలో మార్పులు సంభవిస్తాయన్నారు. కావున రైతులు పంటల ప్రణాళికపై తగిన ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులు ముందు జాగ్రత్తగా 30 రకాల విత్తనాలు కలిగిన ప్రీ మాన్సూన్ డ్రైసోయింగ్ కిట్లను పొలంలో వేసుకోవడం ద్వారా నేల సారవంతతను మరియు నేల నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుకోవచ్చున్నారు. విత్తన గుళికలను తయారు చేసుకోవడం ద్వారా బెట్ట పరిస్థితులలో విత్తనాలు మొలకెత్తడానికి సులభతరం అవుతుందన్నారు.రైతులు రసాయనిక ఎరువులకు బదులుగా ఘనజీవామృతం మరియు ద్రవ జీవామృతం వాడాలని వాటి తయారీ విధానాన్ని కూడా శిక్షణలో చేసి చూపించడం జరిగిందన్నారు.వివిధ పంటలలో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి పొందే పద్ధతులను గురించి వివరించారు. నేలలో వివిధ రకాల మేలు కలిగించే సూక్ష్మజీవుల సంఖ్యను పెంచుట ద్వారా నేలలో కర్బన శాతాన్ని మరియు భూ ఆరోగ్యాన్ని పెంచుకోవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ ఇన్చార్జులు అంజనమ్మ కృష్ణవేణి,ట్రైనర్ సిసింద్రీ,వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల రైతు సేవా కేంద్రం గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులు,వివిధ గ్రామాల ప్రకృతి వ్యవసాయ ఐసిఆర్పీలు పాల్గొన్నారు.



# జలధార కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించాలి..!

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి




**కడప, బ్యూరో చీఫ్ ఏప్రిల్ 29 నంది పత్రిక** జలధార కార్యక్రమంలో భాగంగా అన్ని మండలాల్లో నీటి భద్రతా చర్యల ప్రణాళికలను పటిష్టంగా అమలు చేసి.. వంద శాతం లక్ష్యాలను అధిగమించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి క్షేత్ర స్థాయి అధికారులను ఆదేశించారు.బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సభా భవన్ లో జిల్లా కలెక్టర్ డా. శ్రీదర్ చెరుకూరి.. 'జలధార.. నీటి భద్రత–సాగు నీటి సంఘాల బాధ్యత' అమలు ప్రణాళిక, అమలు పురోగతిపై.. డిఎఫ్ఓ వినీత్ కుమార్ తో కలిసి సంబంధిత అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపిడివోలు, భూగర్భజల శాఖ ఇంజనీర్లు, డ్వామా ఏపీవోలతో సమీక్షించారు. జిల్లాలో భూగర్భ జలాలు మట్టాన్ని పెంపొందించడం, నీటి వనరులు సంరక్షణ, సాగునీటి వ్యవస్థ బలోపేతం లక్ష్యంగా క్షేత్రస్థాయిలో అవసరాలను గుర్తించాలన్నారు. అందులో భాగంగా నీటి వనరులను గుర్తించడం నీటి భద్రత, సాగునీటి పొదుపు, కొత్త ఆయకట్టు మదుపు, వాగులు, చెరువుల అనుసంధానం, సూక్ష్మ సేద్యం, వర్షపు నీటిని ఒడిసి పట్టడం.. తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారుఇప్పటికే అన్ని మండలాలకు సంబంధించి చేపట్టాల్సిన పనుల వివరాలను పరిశీలించి అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రాధాన్యతను అనుసరించి సాగునీటి కాలువలు, చెరువులు గట్లను బలోపేతం చేయడం, కాలువల పూడికతీత, లాక్స్ మరమ్మతులు వంటి పనులను ఇప్పటికే గ్రౌండింగ్ చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లో చెక్ డ్యాములు, రోడ్డు పక్కన ఉన్న కాల్వల డైవర్షన్ వంటి పనులు చేసి ఉంటే గుర్తించి.. క్లియర్ చేసేందుకు ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా పనులను గుర్తించి నివేదికలు సమర్పించి అనుమతులు పొందాలన్నారు.గ్రామ పరిసరాల్లో ఉన్న చెరువులు, కుంటలు, కాల్వలలో పిచ్చి మొక్కలు, కంపచెట్లను తొలగింపు, చెరువులు, కాలువల అనుసంధానం, భూగర్భ జలాల సంరక్షణ కోసం సూక్ష్మ నీటి సాగును ప్రోత్సహించడం స్లూయిజ్ కాల్వల రిపేరీపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కాస్కెట్ ట్యాంక్ లు, తాత్కాలికంగా మళ్లింపు చేసిన కాలువలను గుర్తించి పునరుద్ధరణ పనులను చేపట్టాలన్నారు. ఈ పనుల్లో ప్రజలు ముఖంగా మహిళా రైతులు, డ్వాక్రా మహిళలు భాగస్వామ్యంతో పనులను వేగవంతంగా, నాణ్యతగా చేపట్టాలన్నారు. సాగునీటి సంఘాలను పటిష్టం చేసి జలవనరులు శాఖ, అటవీ శాఖ, పంచాయతీ రాజ్, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖలు, డ్వామా తదితర శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో రాజంపేట సబ్ కలెక్టర్ భావన, కెఎంసి కమిషనర్ రాకేష్ చంద్రం, జెడ్పి సీఈవో రామచంద్రారెడ్డి, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ అబ్దుస్, డ్వామా పీడి అదిశేషారెడ్డి, సీపీవో హాజరతయ్య, అన్ని శాఖల జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడివోలు, మండల ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి కేసు నమోదు



**వెలుగోడు, ఏప్రిల్ 29 (నంది పత్రిక):** వెలుగోడు మండలానికి చెందిన ఓ యువకుడు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన ఘటన విషాదాన్ని నింపింది. వెలుగోడు గ్రామానికి చెందిన షేక్ నూరుల్లా కుమారుడు షేక్ నౌమాన్ (17 సం) మోత్కూరు గ్రామంలో ఈ ప్రమాదానికి గురయ్యాడు.పోలీసుల వివరాల ప్రకారం, నౌమాన్ తన ఇంటి సమీపంలో ఉన్న వ్యక్తులతో కలిసి మోత్కూరులో పని చేస్తున్న ఇంటి వద్దకు వెళ్లాడు. మధ్యాహ్నం సుమారు 12.30 గంటల సమయంలో టీ తాగిన అనంతరం గ్లాసును కింద పడేయడానికి ప్రయత్నించే సమయంలో అకస్మాత్తుగా విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే కుప్పకూలాడు. వెంటనే ఆసుపత్రికి తరలించేలోపే మృతి చెందినట్లు తెలిసింది.ఈ ఘటనపై మృతుడి తండ్రి షేక్ నూరుల్లా ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనపై పూర్తి వివరాలు సేకరిస్తున్నట్లు ఎస్సై సురేష్ తెలిపారు.

# ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డికి కొవ్వొత్తు లతో ఘన నివాళులు

**హత్యకు కారకులైన నిందితులను**

**కఠినంగా శిక్షిం చాలి**

**జర్నలిస్ట్ రక్షణ చట్టం అమలు చేయాలి**

**యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం**

**(యుజెఎఫ్),డివైఎఫ్ ఐ**




**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** చిత్తూరు జిల్లా,వి.కోట, ఆంధ్రజ్యోతి విలేఖరి జగ న్మోహన్ రెడ్డి దారుణ హత్య నేపథ్యంలో బుధవా రం యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్),డివై ఎఫ్ ఐ ఆధ్వర్యంలో యుజెఎఫ్ వ్యవస్థపాక అ ధ్యక్షులు నీలం సత్య నారాయణ అధ్యక్షతన కొ వ్వొతులతో నివాళులు అర్పించారు.కార్య క్రమా నికి యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్) గౌర వాధ్యక్షులు పి.యూసుఫ్ ఖాన్,జిల్లా అధ్యక్ష,కా ర్యదర్శులు గిలిగిత్త విజయ్ కుమార్,యు.రాజ శేఖర్,సభ్యులు వి.విజయ్ కుమార్,నగర అధ్య క్షులు పి.నాగేంద్రుడుహజరయ్యారు.ఈ సంద ర్భంగా నీలం సత్యనారాయణ,డివైఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా,పి. యూసుఫ్ ఖాన్,గిలిగిత్త విజయ్ కుమార్, యు.రాజశేఖర్,వి.విజయ్ కు మార్,వారణాసి ప్రసాద్ లు మాట్లాడుతూ రా ష్ట్రంలో జర్నలిస్ట్ ల రక్ష ణ చట్టం అమలు చేయ డంలో ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో విఫలం అవు తున్నాయని అన్నారు.ఇప్పటికే వార్తలు రాసిన జర్నలిస్ట్ లపై అక్రమ కేసులు,దాడులు పరిపాటి గా మారాయని ఆవేదన చెందారు.పత్రికా స్వేచ్ఛ ను హరించేలా జరుగుతున్న ఇలాంటి దాడులు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని ఆవేదన వ్య క్తం చేశారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పం దించి,ఎబిఎన్,ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డి హత్యకు కారకులైన నిందితుల ను కఠినంగా శిక్షించాలని,జర్నలిస్ట్ ల రక్షణ చట్టం అమలు చే యాలనీ డిమాండ్ చేశారు.హాతుడు జగన్ మో హన్ రెడ్డి కుటుంబానికి రూ.50 లక్షలు ఎక్స్ గ్రేషి యా చెల్లించాలాని,కుటుంబంలో ఒకరికి ప్రభు త్వ ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.కూట మి ప్రభుత్వానికి జర్నలిస్ట్ లపట్ల చిత్తశుద్ధి ఉంటే జర్నలిస్ట్ రక్షణ చట్టం అమలు చేయాలనీ డి మాండ్ చేశారు.లేనిపక్షంలో యునైటెడ్ జర్నలి స్ట్ ఫోరం (యుజెఎఫ్),డివైఎఫ్ ఐ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ లు ప్రజా సంఘాలను చైతన్యం చేసి రా ష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యునైటెడ్ జ ర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్) జిల్లా నాయకులు దం డు విద్యా సాగర్,కిషోర్ కుమార్ రెడ్డి,మల్లికార్జు న,మధు,వజ్రరాజు,మధు,లక్ష్మి నారాయణ,డివై ఎఫ్ ఐ నాయకులు కరీం,జర్నలిస్ట్ లు,తదితరు లు పాల్గొన్నారు.

## పరిశుద్ధ జేసు నామ కాథలిక్ చర్చ్ శతాబ్ది ఉత్సవాలు.

**పెద్దకొట్టాల గ్రామంలోని 100 సంవత్సరాల చర్చి పండుగకు అందరూ ఆహ్వానితులే.**



**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 29 ( నంది పత్రిక )** నంద్యాల సమీపంలోని పెద్ద కొట్టాల గ్రామంలోని 100 సంవత్సరాల చర్చ్ పండుగకు పెద్ద ఎత్తున తరలి రావాలని చర్చ్ ఫాదర్ పోతిరెడ్డి రాయపు రెడ్డి,గ్రామ ప్రముఖులు ప్రేమ్ నాథ రెడ్డి , ప్రతాపరెడ్డి,అమర్ నాథ్ రెడ్డి పేర్కొన్నారు.గ్రామంలో బుధవారం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో పేర్కొన్నారు.కులం,మతం లేకుండా ఎవ్వరైనా ఇష్టం ఉన్న వారు ఎవ్వరు ఐన ఈవేడుకలలో పాల్గొన వచ్చునని వారు కోరారు. ఏప్రిల్ 30 తేదీ నుంచి మే 4 తేదీ వరకు జరిగే వేడుకలకు ప్రతి రోజూ గ్రామాల్లోని చర్చ్ ప్రేమికులే కాకుండా ఇతర రాష్ట్రాలు,దేశాలలో స్థిరపడిన వందలాది పాల్గొంటారని అన్నారు.చర్చి ప్రేమికులు కలిసికట్టుగా అందరి సహాయ సహకారాలతో పండుగను నభూతో నభవిష్యత్ అన్న విదంగా చేసుకోవడం సంతోషమని ప్రేమ్ నాథ రెడ్డి అన్నారు.. చర్చ్ ఏర్పాటు ఐన దగ్గర నుండి ఇంతవరకు లక్ష మందికి పైగా పాఠశాలలో చదివి ప్రయోజకులు అయ్యారని,ఇక పెద్ద..పెద్ద ఉద్యోగాలలో స్థిర పడిన వారు ఉన్నారని గ్రామస్తులు అంచనా...వారందరూ ఈ వేడుకలలో పాల్గొంటున్నట్టు పండుగ నిర్వాహకులు తెలిపారు.ఈ శతాబ్ది వేడుకలు ఏప్రిల్ 30 నుంచి మే 4 వరకు భక్తి శ్రద్ధలతో జరగనున్నాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రతిరోజూ ప్రత్యేక ప్రార్థనలు,ఆరాధన కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక సభలు నిర్వహించ బడతాయి అని పేర్కొన్నారు.



## కర్నూలు ప్రభుత్వ సర్వజన హాస్పిటల్ ను తనిఖీ చేసిన సూపరిండెంట్ వెంకటేశ్వర్లు





**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు బుధవారం ఆసుపత్రిలోని పలు విభాగాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రోగులకు అందుతున్న సేవలు, ఆసుపత్రి నిర్వహణను స్వయంగా పరిశీలించిన ఆయన, సిబ్బందికి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.ఆసుపత్రిలో నిర్మాణంలో ఉన్న బాత్రూమ్ పనుల స్థితిగతులను పరిశీలించారు. పారిశు ధ్యం విషయంలో నిర్లక్ష్యం వహించరాదని శానిటేషన్ సిబ్బందిని హెచ్చరించారు.వార్డుల్లో రోగులకు అందుతున్న చికిత్సపై ఆరా తీశారు. రోగి యొక్క ప్రతి వివరము 'కేసు షీట్'లో స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు.అవసరైన అన్ని రకాల మందులు, పరీక్షలు ఆసుపత్రిలోనే అందుబాటులో ఉన్నాయని ఎట్టి పరిస్థితుల్లోనూ బయటకు రాయకూడదని అలా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని వైద్యులను, సిబ్బందినీ హెచ్చరించారు.చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయిన రోగులకు ప్రభుత్వం నుండి ఫీడ్‌బ్యాక్ కాల్ వస్తుందని, ఆ కాల్‌కు ఖచ్చితంగా స్పందించి ఆసుపత్రి సేవలపై తమ అభిప్రాయాన్ని తెలియజేయాలని రోగులకు, వారి సహాయకులకు వివరించాలని నర్సింగ్ సిబ్బందిని ఆదేశించారు.

విధుల్లో అలసత్వం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ గారితో పాటు ఆర్ యం ఓ లు, అడ్మినిస్ట్రేషన్ అధికారులు, నర్సింగ్ సూపరింటెండెండెంట్లు మరియు ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## శుభకార్యాలలో పాల్గొన్న మాజీ శాసన సభ్యులు





**బనగానపల్లె ఏప్రిల్ 29 నందిపత్రిక** బనగానపల్లె మాజీ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి బుధవారం కోవెలకుంట్ల, నొస్సం, ఉయ్యాలవాడ గ్రామాల్లో జరిగిన పలు శుభకార్యల్లో పాల్గొన్నారు. ముందుగా కోవెలకుంట్లలోని ఓ ఫంక్షన్ హాలో జరిగిన వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వాదించారు. అనంతరం సంజామల మండలం నొస్సం లో జరిగిన దేవరకు, ఉయ్యాలవాడ లో జరిగిన గంగ జాతరకు హాజరయ్యారు.జాతరలో అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం వారి ఆతీర్వాన్ని స్వీకరించారు.ఈ సందర్బంగా మా పిలుపు మేరకు మా గ్రామాల్లో జరిగిన ఉత్సవ కార్యక్రమాలకు మాజీ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి రావడంతో గ్రామాల్లోని పార్టీ నాయకులు, బంధువులు సంతోషం వ్యక్తం చేశారు.కార్యక్రమం లో వైసీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి గుండం సూర్యప్రకాష్ రెడ్డి ఇతర నాయకులు ఆయన వెంట ఉన్నారు.



## ఆంధ్రజ్యోతి జర్నలిస్టు హత్యకు బాధ్యులైన దోషులను కఠినంగా శిక్షించాలి



**ఆళ్లగడ్డప్రతినిధి ఏప్రిల్ 29,నంది పత్రిక** చిత్తూరు జిల్లా వీ.కోట ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డినీ దారునంగా హత్య చేసిన నిందితులపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఆళ్లగడ్డ తాలూకా వర్కింగ్ జర్నలిస్టులు (ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా) బుధవారం మండల డిప్యూటీ తహసిల్దార్ లక్ష్మీదేవికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం సీనియర్ జర్నలిస్టు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు నడుమ వారధిగా పనిచేసే జర్నలిస్టులపై ఇలాంటి తరహా చర్యలు అత్యంత బాధాకరమన్నారు. ఇలాంటి చర్యకు పాల్పడిన నిందితులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘ ప్రతినిధులు, విలేఖరులు ముల్లా ఖాదర్ భాష (ఆంధ్రజ్యోతి), నిజాముద్దీన్ (ప్రజాశక్తి), ఓబుల్ కిరణ్ ( వార్త ), ఇస్మాయిల్ బేగ్ (విశాలాంధ్ర) సర్దార్ ( ఈనాడు), ప్యాపిలి ప్రసాద్ స్వతంత్ర టీవీ, అక్షింతల శ్రీనివాసులు 1 టీవీ, శ్యామ్ కుమార్ 6 టీవీ, అరుణ్ 99 టీవీ, సుబ్బయ్య మెగా 9 టీవీ, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ..

**పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**

**చాగలమర్రి ఏప్రిల్ 29 నంది పత్రిక** మండలంలోని మద్దూరు గ్రామంలో ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ప్రధాన అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిలప్రియ, భార్గవ్ రామ్, జగత్ విఖ్యాత్ రెడ్డిల సౌజన్యంతో ఏర్పాటుచేసిన ధ్వజస్తంభానికి ప్రత్యేక పూజలతో పాటు, అభిషేకాలు నిర్వహించారు. ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవంలో స్థానిక టిడిపి నాయకులు, మీ దగ్గర గ్రామాల నాయకులు, పురోహితులు, మహిళలు పాల్గొన్నారు.



# మే 1 నుండి 31 వరకు జనన గణన నిర్వహించనున్నాము.

### త్రాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపడుతున్నాము.

### ఇంచార్జి కమిషనర్ శారదా దేవి.



**తిరుపతి బ్యూరో చీఫ్ ఏప్రిల్ 29నంది పత్రిక** మే 1 వ తేదీ 31 వ తేదీ వరకు ఇంటింటి వద్ద జనన గణన ను నిర్వహించనున్నామని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి తెలిపారు. గంగ జాతర నిర్వహణ ఏర్పాట్లు, వేసవిలో త్రాగునీటి లభ్యత, జనన గణన తదితర అంశాలపై ఇంచార్జి కమిషనర్ మీడియా సమావేశం నిర్వహించారు. గంగ జాతరను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు నగరపాలక సంస్థ నుండి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పారిశుద్ధ్యం మెరుగ్గా చేపట్టెందుకు మూడు షిఫ్టులలో సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 24 గంటలు భక్తులకు త్రాగునీరు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నామని, భక్తులు పొంగళ్లు పెట్టుకునేందుకు కూరగాయల మార్కెట్లు అన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వర్షాలు వచ్చే వరకు నీరు తగినన్ని అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వేడి నుండి ఉపశమనం కోసం రెండు మూడు రోజుల్లో కూడళ్ళలో షేడ్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపాటు. నీరు కలుషితం కాకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని, ప్రతి రోజూ నీటి సాంద్రత పరీక్షలు చేస్తున్నామని తెలిపారు. ఫుట్ పాత్ ల ఆక్రమణలు ఎక్కువయ్యాయనే పిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. వాటిని తొలగించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ నెల 30 వరకు స్వీయ గణన నిర్వహించామని, మే 1 వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జనన గనణ నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి ఇంటికి ఎన్యుమరేటర్లు వచ్చి వివరాలు సేకరిస్థారని తెలిపారు. అప్పుడు మీ సమాచారాన్ని అందించి సహకరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# జిల్లాలో వరి కోతలకు హర్వేస్టింగ్ కార్యకలాపాలకు ఎటువంటి డీజిల్ కొరత లేదు:

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి

**బీమవరం పాలకోడేరు):బ్యూరో చీఫ్ ఏప్రిల్ 29,నంది పత్రిక** జిల్లాలో వరి కోతలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, హార్వెస్టింగ్ కార్యకలాపాలకు ఎటువంటి డీజిల్ కొరత లేదని జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు పంట నూర్పిడి అనంతరం ధాన్యం ట్రాక్టర్ల ద్వారా మిల్లులకు తరలించే విధానాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుల సమస్యలను తెలుసుకున్నారు. బుధవారం పాలకోడేరు మండలం శృంగవృక్షం గ్రామంలో వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించి రైతులతో నేరుగా మాట్లాడారు. ఈ సందర్భంగా వరి కోతలు ఎలా సాగుతున్నాయి, ధాన్యం మిల్లులకు తరలింపులో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా, గోనే సంచుల సరఫరా సరిపోతుందా, డీజిల్ అందుబాటు ఎలా ఉంది, మిల్లులకు ధాన్యం చేరిన తర్వాత రైతుల బ్యాంకు ఖాతాల్లో చెల్లింపులు ఎంతకాలంలో జమవుతున్నాయి వంటి అంశాలపై వివరంగా అడిగి తెలుసుకున్నారు. జాయింట్ కలెక్టర్ స్వయంగా ట్రాక్టర్‌పై ప్రయాణించి వరి కోత ప్రక్రియను పరిశీలించడంతో పాటు, యంత్రాల ద్వారా ధాన్యం లోడింగ్ విధానాన్ని కూడా పరిశీలించారు. రైతుల కష్టనష్టాలను తెలుసుకుని, వారికి ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రస్తుతం డీజిల్ సరఫరా సమృద్ధిగా ఉందని, తమకు ఎటువంటి కొరత లేదని తెలిపారు. రైతాంగానికి డీజిల్ సరఫరాలో మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌కు తెలియజేస్తే తక్షణ చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాలకోడేరు తహసిల్దార్ ఎన్.బి విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..





# రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు..



**చాగలమర్రి ఏప్రిల్ 29నంది పత్రిక** రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బేస్ బాల్ క్రీడలకు చాగలమరి మండల క్రీడాకారులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు దాదా పీర్, శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ చాగలమర్రి జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల నుంచి కీర్తన, చరిత , హరినారపు సింహా, నిరంజన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతలచెరువు నుంచి పల్లవి, భరత్, పండు, చిన్న ,విద్యార్థులు ఎంపికయ్యారు. కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలం నందు మే నెల 5 నుంచి ఏడవ తేదీ వరకు జరగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్నారన్నారు. వీరికి శిక్షణ కోసం ఈనెల 28 నుంచి 3 తేదీ వరకు ఉయ్యాలవాడ హరివరం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఏర్పాటు చేశారన్నారు. క్రీడాకారులకు క్రీడా దుస్తులను నంద్యాల జిల్లా క్రీడా చైర్మన్ ముళ్ళ షబ్బీర్ అహ్మద్ చక్రం ప్రముఖ పారిశ్రామికవేత్త క్రీడా దుస్తులను అందించారని తెలిపారు.

# వందశాతం చెత్త నిర్వహణ పక్కాగా చేపట్టండి.

### కాలువల్లో, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వెయ్యద్దండి.

### ఇంచార్జి కమిషనర్ శారదా దేవి.



**తిరుపతి బ్యూరో చీఫ్ ఏప్రిల్ 29నంది పత్రిక** నగరంలో ఉత్పత్తి అయ్యే చెత్తను వంద శాతం నిర్వహణ చేయాలని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి అధికారులకు సూచించారు. బుధవారం ఉదయం నగరంలో పలు ప్రాంతాల్లో అధికారులతో కమిషనర్ అకస్మిక తనిఖీలు నిర్వహించారు. అలాగే తూకివాకం వద్ద గల ఇంటిగ్రెటెడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ను పరిశీలించి ఆయా ప్లాంట్ల నిర్వహణ విధానాన్ని తెలుసుకున్నారు. అన్ని ప్లాంట్ల ద్వారా వందశాతం చెత్త నిర్వహణ పక్కాగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. త్రాగునీరు, మురుగునీరు కలుస్తున్నట్లు పిర్యాదులు వస్తున్నాయని, ఇంజినీరింగ్ అధికారులు వారిని గుర్తించి తగు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి రోజు నీటి సాంద్రత పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. కాలువల్లో, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తున్నారని ఆలా వేయడం వలన ఎక్కడి మురుగునీరు అక్కడ ఆగిపోయి అపరిశుభ్రంగా తయారవుతోందని తెలిపారు. కావున మీ ఇంటి వద్దకు వచ్చే మా సిబ్బందికి తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇచ్చి సహకరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇంచార్జి కమీషనర్ వెంట మునిసిపల్ ఇంజనీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. లు మధు, రమణ, రెవిన్యూ అధికారి రవి, ఏసీపీ లు పార్వతి ప్రియ, మూర్తి, సర్వేయర్లు కోటేశ్వరరావు, గురువారెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.



# కుమ్మర్లకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలి

### "మానవ నాగరికతకు కుమ్మరి తొలి మెట్టు ఆరోగ్యానికి కుండ ఆయువు పట్టు"

**హైదరాబాద్. ఏప్రిల్ 29. (నంది పత్రిక ):**మానవుడికి వంట నేర్పి మానవ జాతి చరిత్ర నిర్ధారణకు సంస్కృతి' వారసత్వ విశేషాల అధ్యయనానికి దోహదపడే కుమ్మర వృత్తి అంతరించే దశకు చేరుకుంది. మానవాళికి వంట వండటానికి వంట పాత్రలు సమకూర్చి మానవ జాతికి శాస్త్రీయ పరిజ్ఞానం అందించి ప్రజారోగ్యాన్ని పర్యావరణ పరిరక్షణకు ప్రతినిధిగా నిలిచిన కుమ్మర వృత్తి కార్మికులు ఉపాధిలేక దుర్భరమైన జీవితాలను వెళ్ళ దీస్తున్నారు. మానవ మనుగడ కుమ్మర వృత్తి మనిషి పుట్టుక 'పెళ్లి' 'చావు' .'దైవ' కార్యక్రమాల్లో కుమ్మర్ల ఉత్పతులు కుండలు' గురుగులు' వంట కొరకు ఎసులలు 'అటికెలు నీటి నిల్వకు తొట్టీలు రంజన్లు' కధువలు పెళ్ళిళ్ళలో "ఐరేని కుండలు" వినియోగిస్తారు. కుమ్మర్లవృత్తి మానవ జాతి మనుగడలో ప్రధాన పాత్ర పోషిస్తుందనడంలో అతిశయోక్తిలేదు. చారిత్రక వాస్తవం "మొహంజదారో" "హరప్పా" "మసపుటోనియా"" "సింధూ"నాగరికత అధ్యయనాలలో వెల్లడైంది. గృహ ప్రవేశం ప్రభుత్వ భవనాల భూమి పూజ 'అమ్మవారికి సమర్పించే భోనాలు' తెలంగాణ సంస్కృతిని చాటే గోల్కొండ బోనాలు"శుభ" "దైవ"కార్యక్రమాల్లో కుమ్మరి కుండలు ఉపయోగిస్తారు. మట్టిని నమ్ముకొని పర్యావరణ పరిరక్షణకు కవచంగా నిలిచిన కుమ్మర వృత్తి ఉనికిని కోల్పోయే స్థితిలో వుంది.కుమ్మర్లు కేంద్ర' రాష్ట్ర ప్రభుత్వాల నిరాదరణకు గురై కుల వృతుల( మట్టి పాత్రలకు) ఉత్పతులకు గిరాకీ తగ్గటం వల్ల కుమ్మర వృత్తి పై ఆధారపడిన కుమ్మర్లు వృత్తిని వదిలి పట్టణాలకు వలస పోతున్నారు. అల్పవేతనాలకు పనిచేస్తూ శ్రమ దోపిడీకి గురౌతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 4లక్షల35 వేల జనాభా ఉన్న కుమ్మర్లు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మద్దత్తు ఇచ్చారు. కుమ్మర్లు తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారు. స్వరాష్ట్ర సాధనలో తెగించి కొట్లాడారు. సకల జనుల సమ్మె ' మిలియన్ మార్చ్ లో కుమ్మర్లు కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. చాలా మంది కుమ్మర్లు గ్రామ 'మండల జిల్లా స్థాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యవర్గంలో వివిధ హోదాల్లో కాంగ్రెస్ పార్టీకి అంకిత భావంతో సేవలు అందిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ విధానాలను క్షేత్ర స్థాయిలో ప్రజలవద్దకు చేర్చి పార్టీ పట్ల ప్రజల విశ్వాసాన్ని సమీకరించడంలో గణనీయమైన కృషి చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై 10 సంవత్సరాలు గడిచినా గత ప్రభుత్వం కుమ్మర్లకు చట్టసభల్లో నామినేటెడ్ పదవులు ఇవ్వలేదు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75



సంవత్సరాలైనప్పటికీ కుమ్మర కులస్థులు చట్ట సభల్లో నేటికి ప్రవేశించలేదు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచార సభల్లో చట్ట సభల్లో ప్రవేశం లేని కులాలకు నామినేటెడ్ పదవులు ఇస్తామన్న రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ' రేవంత రెడ్డి హామీతో కుమ్మర్లు కోటి ఆశలు పెట్టుకున్నారు. నామినేటెడ్ పదవుల్లో కుమ్మర్లకు రాజకీయ పార్టీలు అవకాశం కల్పించక పోవడం వల్ల రాజ్యాధికారం లోవాటా కుమ్మర్లకు దక్కలేదు. కుమ్మర్లను బీ 'సీ "బి" జాబితాలోచేర్చినప్పటికీ ఆశించిన విధంగా కుమ్మర్ల సామాజిక 'ఆర్థిక 'రాజకీయ వికాసం జరుగలేదు. నేటి వరకు కుమ్మర్లకు రాష్ట్రం నుండి అసెంబ్లీ 'లోకసభ 'రాజ్యసభ' కౌన్సిల్ సభ్యులుగా ఒక్కరికి కూడా అవకాశం రాలేదు. ఉత్తరాది రాష్ట్రాల్లో కుమ్మర్లను ప్రజాపతి 'కుమార్ 'కుంభార్ ' కుమావత్ ' కుంభాకార్ అనే పేర్లతో పిలుస్తారు.ఒకే దేశం ఒకే రాజ్యాంగం ఒకే చట్టం ఒకే రిజర్వేషన్ అంటూ చెబుతున్న నాయకులకు ఉత్తర' దక్షిణ 'భారత దేశ ప్రాంతాల మధ్య వివక్ష చూపడం వల్ల ప్రభుత్వాలు పార్టీలు అవలంబిస్తున్న దంద్వ వైఖరి వల్ల తెలుగు రాష్ట్రాలలో ఉన్న కుమ్మర్లు చట్ట సభల్లో ప్రవేశానికి నోచుకోలేదు.కుమ్మర్లను "ఎమ్మెల్సీ" 'కార్పొరేషన్స్ కు ఛైర్మెన్ పదవుల్లో నామినేట్ చేయక పోవడం వల్ల రాజ్యాధికారం కుమ్మర్లకు అందని ద్రాక్ష అయ్యింది. గతంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన మిషన్ కాకతీయ వల్ల చెరువుల్లో' 'కుంటల్లో మట్టి తవ్వకం వల్ల కుండలు చేయడానికి ఉపయోగించే బంక మట్టి కొరత ఏర్పడింది. మట్టి లభించే చెరువులు' కుంటలు రియల్ ఎస్టేట్ వ్యాపారుల కబ్జాల్లోకి వెళ్ళటం వల్ల ఉచితంగా లభించే మట్టికి డబ్బులు చెల్లంచే పరిస్థితి వచ్చింది. కుంటల్లో చెరువుల్లో కుమ్మర్లకు ఉచితంగా మట్టి లభించే ప్రభుత్వ ఉత్తర్వులు అమలు చేయాలి.కుమ్మర్ల రెండు రకాలుగా నష్టపోయారు. కుండలు 'వంట పాత్రలకు కావలసిన ముడి సరుకు మట్టి కొరత ఒక వైపు మార్కెట్లో గిరాకీ తగ్గడం మరో వైపు సమస్యలుగా పరిణమించి కుమ్మర వృత్తి కుదేలైంది. "కులవృత్తిని మించింది లేదు గువ్వల చెన్న" అన్న నానుడి కుల వృత్తిని వదిలిందే మిన్న అనేది నేడు విధానమైంది.ఉత్తరాది రాష్ట్రాల్లో కుమ్మర్లు ఎ'ఎస్సీ ఎస్ 'టి జాబితాలో వుండడం వల్ల అనేక రాజకీయ అవకాశాలు వచ్చాయి.అనేక మంది కుమ్మర్లు శాసన సభ్యులుగా ఎం'పి 'లుగా 'శాసన మండలి సభ్యులుగా 'మంత్రులుగా తమ ప్రతిభను చాటుతున్నారు.ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు చట్ట సభల్లో అవకాశం రాలేదు. ఐ 'ఎ 'ఎస్ 'ఐ'పి' ఎస్ అధికారులుగా అవకాశం రావడం లేదు. తెలంగాణ ఉద్యమంలో కుమ్మర్లు తమ "సారే "కుల వృత్తులు ప్రదర్శిస్తూ ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేశారు.అరెస్ట్ అయ్యిలాఠీ దెబ్బలు తిని జైళ్లకు వెల్లారు.తెలంగాణలో కాంగ్రెస్ అద్వర్యంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం ఇతర కుల వృత్తులకు ఆదుకున్నట్లే కుమ్మరవృత్తి దారులను ఆదుకోవాలి. కుమ్మర్ల సంక్షేమ చర్యలు చేపట్టాలి.ప్రతి మండల జిల్లా కేంద్రంలో అధునాతన పాటరీ కలంకారీఉత్పత్తి కేంద్రాలను "స్కిల్ డెవలప్మెంట్ "ప్రోగ్రాం ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి.కుమ్మర వృత్తి అభివృద్ధికి మౌలిక వసతులు "వాము" బట్టీల కొరకు ఉచితంగా స్థలం సమకూర్చాలి.మట్టి సేకరణ వాము కాల్చడానికి పోరుక అడవినుండి కలప ఉచితంగా పొందడానికి ప్రభుత్వం జారీ చేసిన "జీ'వో" లు అమలు చెయ్యాలి.వాము' కొరకు కుండల' బట్టి కొరకు 'షేడ్ కొరకు ప్రభుత్వం ఉచితంగా భూమి కేటాయించాలి.ప్రభుత్వం విధించే "సీవరేజ్ సేస్ "వృత్తి పన్ను నుండి కుమ్మర .ప్రభుత్వం ఎండోమెంట్స్ శాఖ ద్వార గ్రామదేవాలయలలో( పోచమ్మ 'మైసమ్మ' గ్రామ దేవతలు) కుమ్మర కులస్తులను పూజారులుగా నియమిస్తూ జీ 'వో.జారీ చెయ్యాలి.కుమ్మర వృత్తిదారులు పెన్షన్ సౌకర్యం కల్పించాలి. కుమ్మర వృత్తి దారులకు ఉచితంగా విద్యుత్తుతో నడిచే సారి( ఆదునిక పరికరం) ఇవ్వాలి.రాష్ట్ర ప్రభుత్వం కుమ్మర్ల సమగ్రాభివృద్ధికి ఆర్థిక వికాసానికి వృత్తి నైపుణ్య అభివృధి దోహదపడే "కుమ్మర / శాలివాహన ఫైనాన్స్ ఫెడరేషన్ కు రూ" "2000 కోట్ల బడ్జెట్ కేటాయించాలి. కుమ్మర ఫైనాన్స్ ఫెడరేషన్ ను పునరుద్ధరించి ఫెడరేషన్ కు ఛైర్మెన్' మరియు అన్నిజిల్లాకు ప్రాతినిధ్యం ఇస్తు పాలక వర్గాన్ని నియమించి కుమ్మర్లలో 'ఆత్మ గౌరవాన్ని" పెంపొందించాలి. కుమ్మర్ల సమస్యల పరిష్కారంకోసం కుమ్మర్లలో నాయకత్వాన్ని ప్రోత్సహించే వాతావరణంకల్పించే చర్యలు తీసుకోవాలి.కుమ్మర్లకు కార్పొరేషన్ పదవుల్లో నామినేట్ చేసి రాజ్యాధికారంలో భాగ స్వాములను చేయాల్సిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేయనైనది.నేదునూరి కనకయ్యరాష్ట్ర అధ్యక్షులుతెలంగాణ కుమ్మర సంఘం 880/2014హైదరాబాద్ కొల్లూరి అనిల్ కుమార్

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ కుమ్మర సంఘం 880/2014హైదరాబాద్.**

# జూన్ నాటికి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయడానికి సిద్ధంగా ఉంచాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి

**బీమవరం (పాలకోడేరు):బ్యూరో చీఫ్ ఏప్రిల్ 29,నంది పత్రిక** జిల్లాలో జాయింట్ ఎల్పీఎంలుగా ఉన్న భూముల



విభజన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, ఎటువంటి పొరపాట్లు లేకుండా జూన్ నెల నాటికి రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేయడానికి సిద్ధంగా ఉంచాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. పాలకోడేరు మండలం శృంగవృక్షం గ్రామంలో బుధవారం పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ ప్రక్రియపై సంబంధిత అధికారులతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జూన్ మాసంలో పంపిణీ చేయవలసిన పట్టాదారు పాసుపుస్తకాల రైతుల ఖాతాల్లో అవసరమైన మార్పులు, చేర్పులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా జాయింట్ ఎల్పీఎంల విభజనలో ఎటువంటి తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జాయింట్ కలెక్టర్ స్వయంగా కొన్నిచోట్ల జాయింట్ ఎల్పీఎంలుగా ఉన్న భూములను పరిశీలించి, వాటి విభజనకు సంబంధించిన విధానంపై అధికారులకు సూచనలు ఇచ్చారు. జిల్లాలో సుమారు 17,000 జాయింట్ ఎల్పీఎంలు ఉన్న నేపథ్యంలో, వాటిని తక్షణమే విభజించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని తహసిల్దార్లకు ఆదేశించారు. ఈ ప్రక్రియలో పారదర్శకత, ఖచ్చితత్వం పాటించడంతో పాటు రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన తెలిపారు.

ఈ సమీక్షలో జిల్లా సర్వే అధికారి కె.జాషువా, పాలకోడేరు తహసిల్దార్ ఎన్.బి విజయలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మోదీని కలిస్తే బీజేపీలో చేరుతున్నట్లా?: మీడియా ప్రతినిధుల ప్రశ్నకు మల్లారెడ్డి అసహనం

### బీజేపీలోకి వెళతారని హాట్ టాపిక్ నడుస్తోంది కదా అన్న మీడియా ప్రతినిధి

### తాను బీఆర్ఎస్‌లోనే ఉన్నానని స్పష్టం చేసిన మల్లారెడ్డి

### బయట జరిగే ప్రచారంతో తనకు సంబంధం లేదని వ్యాఖ్య



"మీరు బీజేపీలో చేరుతున్నారా" అని మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు బీఆర్ఎస్ నాయకుడు, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తీవ్రంగా స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలిసేందుకు వెళితే బీజేపీలో చేరుతున్నట్లా? అని అసహనం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ యువ నాయకుడు టింకు గౌడ్ ఆధ్వర్యంలో బోయినపల్లిలో జరిగిన పలు సేవా కార్యక్రమాల్లో మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు ఆయనను చుట్టుముట్టి, మీరు ప్రధాని మోదీని కలవడంతో బీజేపీలోకి వెళతారనే హాట్ టాపిక్ నడుస్తోంది కదా, మీరేమంటారని మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు. మల్లారెడ్డి స్పందిస్తూ, అది హాట్ టాపిక్ ఏమిటి, ప్రధానిని కలిస్తే బీజేపీలో చేరుతారా, సామాజిక మాధ్యమాల్లో జరిగే ప్రచారానికి తాను స్పందించాల్సిన అవసరం లేదని అన్నారు. బయట జరిగే ప్రచారంతో తనకు సంబంధం లేదని అన్నారు. తాను బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నానని స్పష్టం చేశారు.

# ప్రతీ బూత్ పరిధిలో గతానికి మించి ఓట్లు రావాలి
















**చేసిన అభివృద్ధి చెబుదాం... తెచ్చిన మార్పు చెబుదాం... పడిన కష్టం చెబుదాం**

**లోకేష్... శభాష్**

**పర్మిషన్లతో కాదు... పనితోనే పదవులు**

**సీనియార్టీ... సిన్సియార్టీ... సోషల్ రీ-ఇంజనీరింగ్ తో కమిటీ కూర్పు**

**అహం వద్దు... బేషజాలకు పోవద్దు**

**2024కు ముందు జరిగిన ప్రతీ ఘటన గుర్తుంది... మనం చేసిన ప్రతీ పోరాటం గుర్తుంది**

**గూగులే కాదు... స్వాతంత్ర్యం తెచ్చామని కూడా గొడ్డలి పార్టీ చెబుతుంది**

**టీడీపీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ సభలో సీఎం చంద్రబాబు**

**కొత్త కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయించిన చంద్రబాబు**

**అమరావతి, బ్యూరో చీఫ్ ఏప్రిల్ 29:నంది పత్రిక** ప్రతీ పోలింగ్ బూత్ పరిధిలో గతానికి మించి కూటమి పార్టీలకు ఓట్లు రావాలని టీడీపీ కొత్త కార్యవర్గానికి, నేతలకు, కార్యకర్తలకు పార్టీ జాతీయ అధ్యక్షుడు, సీఎం నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారు. 2024లో వచ్చిన ఓట్లకంటే ఎక్కువ ఓట్లు రావాలని లీడర్లు, కేడర్ కు టార్గెట్ ఫిక్స్ చేశారు. బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ కొత్త కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు. పొలిట్ బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులతో ప్రమాణం చేయించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నారా లోకేష్ బాధ్యతలు స్వీకరించారు. పాత-కొత్త కలయికతో టీడీపీ అధినాయకత్వం కమిటీలను ఏర్పాటు చేసింది. పార్టీ చరిత్రలో తొలిసారిగా మండల, క్లస్టర్ స్థాయి నేతలకు పొలిట్ బ్యూరోలో చంద్రబాబు, లోకేష్ చోటు కల్పించారు. కార్యకర్తే అధినేత అనే నినాదాన్ని నిజం చేస్తూ పని చేసిన వారికే కమిటీల్లో పెద్ద పీట వేశారు. సీనియర్ల సారథ్యం... జూనియర్ల దూకుడును సమపాళ్లలో కలుపుతూ కమిటీల నియామకాన్ని చేపట్టారు. గతంలో సోషల్ మీడియాలో యాక్టీవుగా పనిచేసిన వారికి కమిటీలో చోటు కల్పించారు. ఎన్టీఆర్, చంద్రబాబు అధ్యక్షులుగా ఉన్నప్పుడు... లోకేష్ వర్కింగ్ ప్రెసిడెంటుగా బాధ్యతలు స్వీకరిస్తున్న కమిటీల్లోనూ యనమల రామకృష్ణుడు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి వంటి వారు కీలక బాధ్యతలు చేపట్టారు. కొత్త కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ హైలెట్ గా నిలిచారు. పార్టీలో కొత్తగా కొలువు తీరిన కార్యవర్గానికి.. నేతలకు, కేడర్ కు చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు మాట్లాడుతూ..."మరో 3 ఏళ్లలో మళ్లీ ఎన్నికలు వస్తాయని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలి. రాష్ట్రాన్ని పునర్ నిర్మాణం చేసేందుకే కూటమికి ప్రజలు ఓట్లేశారు. వచ్చే ఎన్నికల్లో 2024లో వచ్చిన ఓట్లకంటే ఎక్కువ ఓట్లు రావాలి... అప్పుడే బాగా పని చేసినట్టు. ఓటు బ్యాంక్ నిత్యం పెరుగుతూనే ఉండాలి. పార్టీ ప్రతిష్ట పెరిగేలా ప్రతి ఒక్కరూ పని చేయాలి. పార్టీ శాశ్వతంగా ఉండాలి.. తెలుగుదేశం బాగుంటే.. రాష్ట్రం బాగుంటుంది. రాష్ట్రంలో చేసిన అభివృద్ధిని.. ఇస్తోన్న సంక్షేమాన్ని... తెచ్చిన మార్పును... పడిన కష్టాన్ని ప్రజలకు చెబుదాం. ప్రతిదీ నిష్టతో.. మనస్సుతో.. భవిష్యత్తు కోసం పని చేయాలి. స్థానిక సంస్థల ఎన్నికలు వన్ సైడ్ గా ఉంటాయి."అని చంద్రబాబు చెప్పారు.

**తలవంచని... మీసం మేలేసే కేడర్ టీడీపీ సొంతం...**

"ఎన్నో వడపోతలు, లెక్కలు, ఈక్వేషన్లతో కమిటీలను ఏర్పాటు చేశాం. సీనియర్లను గౌరవిస్తూ... కొత్తవారికి అవకాశాలు ఇస్తూ.. కష్టపడిన వారికి చోటిస్తూ కమిటీలను ఏర్పాటు చేశాం. తెలుగుదేశం కార్యకర్తలు ఎప్పుడూ మీసం మేలేస్తారు.. ఎవ్వరికీ తలవంచరు. తెలుగుజాతి ఉన్నంత వరకు తెలుగుదేశం పార్టీ ఉంటుంది. కార్యకర్తే అధినేత అనేది నినాదంగా కాదు... విధానంగా మార్చుకున్నాం. మండల పార్టీ అధ్యక్షురాలికి.. క్లస్టర్ ఇన్ఛార్జికి పొలిట్ బ్యూరోలో స్థానం కల్పించాం. మహిళలకు ఎక్కువగా అవకాశాలిచ్చాం. మహిళా బిల్లుకు పూర్తిగా మద్దతిచ్చాం. చదువుకున్న వారికి మంత్రి పదవులిచ్చి ప్రోత్సహించాం. రామ్మోహన్నాయుడు, బైరెడ్డిశబరి, రాజేష్ వంటి వారిని జాతీయ ఉపాధ్యక్షులుగా చేసుకున్నాం. సినీయార్టీ, సిన్సియార్టీ, సోషల్ రీ-ఇంజనీరింగ్ వంటి కసరత్తు చేసి కమిటీ కూర్పు చేపట్టాం. ప్రతిపక్షంలో లోకేష్ చాలా కీలక పాత్ర పోషించారు. కేడర్ ను నిరంతరం మోటివేట్ చేశారు. అధికారంలోకి వచ్చాక.. పార్టీని గేరప్ చేశారు. ట్రైనింగ్ క్లాసులు మొదలుకుని... కార్యకర్తల సంక్షేమ బాధ్యతలను లోకేష్ సమర్థవంతంగా నిర్వహించారు. 20 లక్షల మందికి ఉద్యోగాలిస్తామనే హామీని నెరవేర్చేందుకు లోకేష్ కృషి చేస్తున్నారు. ప్రపంచ ప్రసిద్ధ కంపెనీలు ఏపీకి వచ్చాయంటే కారణం లోకేషే. లోకేష్ సమర్థతను గుర్తించే వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు అప్పగించాం. వర్కింగ్ ప్రెసిడెంట్ అనేది పదవి కాదు.. అత్యున్నత బాధ్యత. అప్పగించిన పదవిని బాధ్యతతో నిర్వహించాలి. 2024కు ముందున్న పరిస్థితులన్నీ అందరికీ తెలుసు. నాకు ప్రతి ఘటనా... ప్రతి ఒక్కరి పోరాటం నాకు గుర్తుంది. కార్యకర్తలు పడ్డ కష్టాలు నాకు గుర్తున్నాయి."అని సీఎం చెప్పారు.

**గాడిన పెడుతున్నాం... లక్ష్యాలను చేరుకుంటున్నాం**

"వెంటిలేటర్ మీదున్న ఆర్థిక వ్యవస్థను కేంద్ర సాయంతో గట్టెక్కిస్తున్నాం. ఒక్కొక్కడుగు వేస్తున్నాం... వ్యవస్థలను గాడిలో పెడుతున్నాం. నిలిచిన కేంద్ర పథకాలను పునరుద్ధరించాం. అప్పులను రీ-షెడ్యూల్ చేస్తున్నాం. సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చాం. సంక్షేమం అందిస్తున్నాం. సుపరిపాలనతో వాట్సాప్ సేవలు అందిస్తున్నాం. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. ఇరిగేషన్ ప్రాజెక్టులు పరుగులు పెట్టిస్తున్నాం. పోలవరం, అమరావతి పనులు చేపడుతున్నాం. స్టీల్ ప్లాంట్ ను రివైవ్ చేయగలుగుతున్నాం. తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని కాపాడుకున్నాం. రాష్ట్రానికి గత పాలనలో పోయిన బ్రాండ్.. నమ్మకాన్ని తిరిగి తీసుకురాగలిగాం. స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా పని చేస్తున్నాం. విధ్వంసమైన విద్యుత్ వ్యవస్థను పునరుద్దరించాం. ట్రూ అప్ ఛార్జీ భారం భరిస్తున్నాం. ట్రూ డౌన్ ఛార్జీల ద్వారా ప్రజలపై విద్యుత్ భారం తగ్గిస్తున్నాం. కరెంట్ ఛార్జీల పెంచకుండా పాలన చేపడుతున్నాం. విద్యుత్ కొనుగోళ్ల ధరలు తగ్గించేలా చర్యలు చేపడుతున్నాం. గతేడాది 30 పైసలు తగ్గించాం... మరో 30 పైసలు తగ్గించేలా ప్రణాళికలు రూపొందించాం. కరెంట్ ఛార్జీలు తగ్గించే ఆలోచనతో పని చేస్తున్నాం. పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవేలు పూర్తి చేసుకుంటున్నాం. విశాఖను టెక్ నగరంగా మారుస్తాం. రెవెన్యూ రికార్డులను ప్రక్షాళన చేస్తున్నాం. నిధుల లభ్యత తక్కువగా ఉన్నా... సమర్థ పాలనతో పనులన్నీ చేస్తున్నాం. తెలంగాణలో రాష్ట్ర ఆదాయంలో జీతాలకు 45 శాతం ఖర్చు పెడుతోంటే... మన రాష్ట్రానికి వచ్చే ఆదాయంలో 99 శాతం జీతాలకు ఖర్చు పెడుతున్నాం. అభివృద్ధి-సంక్షేమం ఆగకూడదని నిరంతరంగా కార్యక్రమాలు చేపడుతున్నాం. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని.. ఎంతో కష్టపడి పని చేస్తున్నాం. ఠంచనుగా ఒకటో తేదీనే పెన్షన్లు ఇస్తున్నాం. దేశంలోని బెస్ట్ పాలసీలను అమలు చేస్తున్నాం."అని సీఎం వివరించారు.

**గొడ్డలి పార్టీకి సీసీడీ సోకింది** "మనం చేసిన మంచినే కాదు... ప్రత్యర్థుల కుట్రలను ప్రజలకు వివరించాలి. గొడ్డలి పార్టీ చేస్తున్న చెడును అనునిత్యం ప్రజలకు చెప్పాలి. అధికారంలో ఉండగా నాశనం చేసింది చాలక.. ఇప్పుడూ కుట్రలు చేస్తున్నారు. కిల్లింగ్ మనస్తత్వంతో ఉన్న పార్టీకి సంక్షేమం పట్టదు... అభివృద్ధి గిట్టదు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు తీసుకురావాలంటే వాటిని అడ్డుకునే ప్రయత్నం ప్రత్యర్థులు చేస్తున్నారు. ఇంత అడ్డుకుంటున్నా... పెట్టుబడులు పెద్ద ఎత్తున వస్తున్నాయి. ప్రత్యర్థి పార్టీ కుట్రలకు కాలం చెల్లింది. రాజణ అనేది ఓ వ్యాధి... గొడ్డలి పార్టీకి జజణ వ్యాధి సోకింది. క్రెడిట్ చోరీ డిజార్డరుతో గొడ్డలి పార్టీ మానసిక అనారోగ్యానికి గురైంది. వీళ్లని ఇలాగే వదిలేస్తే... దేశానికి స్వాతంత్ర్యం కూడా తామే తెచ్చానని చెబుతారు. ఆపరేషన్ సింధూర్ కు అవసరమైన డ్రోన్లను కూడా తామే పంపామని గొడ్డలి పార్టీ చెప్పేలా ఉంది. మనకే అనుమానం వచ్చేలా ఫేక్ ప్రచారం చేయడంలో గొడ్డలి పార్టీ ముందుంటుంది. సొంత బాబాయి వివేకాను హత్య చేసి నెపం మనపై నెట్టారు. వాళ్ల కార్యకర్తను కారుతో తొక్కించి... ఆ పాపాన్ని మన పైకే నెట్టారు. కబ్జా చేసిన ఆస్తుల కోసం కడపలో అనుచరుడినే చంపేశారు... వాస్తవాలు బయటపడితే ఎదురు దాడి చేస్తున్నారు. నా జీవితంలో రాజకీయ నేతలతో పోరాడాను కానీ... నేరస్తులతో పోరాడలేదు. తొలిసారిగా నేరస్తులతో పోరాడుతున్నాం. ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలి. మనది అభివృద్ధి.. వాళ్లది అవినీతి... మనది వికాసం... వాళ్లది విధ్వంసం. మనం రిలాక్స్ అయితే.. అబద్దాలు ప్రపంచమంతా తిరుగుతాయి. అందుకే ప్రజలను నిత్యం అప్రమత్తం చేయాలి."అని టీడీపీ జాతీయాధ్యక్షుడు దిశా నిర్దేశం చేశారు.

**ఫ్లెక్సీల కోసం... కుర్చీల కోసం గొడవలొద్దు...**

"తెలుగుదేశం పార్టీ అంటేనే క్రమశిక్షణ. కార్యకర్తల నుంచి అధ్యక్షుడి వరకు క్రమశిక్షణతో పని చేయడం పార్టీ మూల సిద్దాంతం. ప్రజలతో సౌమ్యంగా ఉండాలి... అందుబాటులో ఉండాలి. ప్రజలకు-ప్రభుత్వానికి వారధిగా ఉండాలి. నేతలు.. కార్యకర్తలు తప్పు చేస్తే పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది. ఈ మధ్య కొన్ని సంఘటనలు జరిగాయి.. నేను చాలా మనస్థాపానికి గురయ్యాను. మనం సుపరిపాలనా యజ్ఞం చేస్తున్నాం.. మన వాళ్లు కూడా సరిగా వ్యవహరించకుంటే బాధ కలుగుతుంది. నేను-పవన్ కళ్యాణ్ చక్కగా ఉంటున్నాం. మంచి రిలేషన్ కొనసాగిస్తున్నాం. ఇదే క్షేత్ర స్థాయిలో ఉన్న కార్యకర్తలు కూడా వ్యవహరించాలి. బీజేపీని కలుపుకుని వెళ్లాలి.. రాష్ట్రానికి-కేంద్రానికి గ్యాప్ లేదు.. రాకూడదు. చిన్నపాటి కలహాలు కూడా రాకూడదు... ఫ్లెక్సీల దగ్గర, ఫొటోల దగ్గర, కుర్చీల దగ్గర గొడవలొద్దు. మంత్రులు, ఎమ్మెల్యేలు సహా గ్రామ స్థాయి కార్యకర్తలు దీన్ని గుర్తు పెట్టుకోవాలి."అని చంద్రబాబు హితవు పలికారు.

**ప్రజలు గమనిస్తున్నారనే స్పృహతో ఉండాలి...** "నేతలు, కార్యకర్తలు అతిగా ప్రవరిస్తే ప్రజలు హర్షించరు. గతంలో పాలకుల గర్వాన్ని, అహంకారాన్ని చూశాం... ప్రజలు ఆ పార్టీకి బుద్ధి చెప్పారు. బూతులు, వివాదాలు, దాడులు, గొడవలు, సెటిల్మెంట్లకు దూరంగా ఉందాం. మనకు ప్రజలు సహకరించారు.. నమ్మకం పెట్టుకున్నారు.. ప్రస్తుతం ప్రజలు మనల్ని గమనిస్తున్నారు. ఎవరైనా అధికారం ఉందని ఇగోలకు పోతే.. భవిష్యత్తులో నష్టం జరుగుతుంది. నేతలు తమ కింద వాళ్లకు కూడా సత్ప్రవర్తనను నేర్పించాలి. కీలక పదవుల్లో ఉన్న వారు తప్పు చేస్తే మీడియాలో హెడ్డింగులు వస్తాయి. అనునిత్యం పని చేయడంతోపాటు.. పార్టీ క్రమశిక్షణను కూడా కాపాడాలి. వన్ టైమ్ ఎమ్మెల్యేలుగా ఉండొద్దు... మళ్లీ మళ్లీ ఎన్నిక కావాలి. అందరూ మనస్పర్థలు లేకుండా పని చేయాలి. తాను లేకుండా ఎంపీ తమ ప్రాంతానికి రాకూడదని ఎమ్మెల్యేలు అనడం కరెక్ట్ కాదు. టిక్కెట్ ఇచ్చిన వారి వెంటే కేడర్ ఉంటారు. ఇదే టీడీపీ స్పెషాల్టీ. లీడర్లు ఈ విషయాన్ని నిత్యం గుర్తుంచుకోవాలి. పర్మిషన్లతో పదవులు ఇవ్వరు.. పని చేసిన వారికే పదవులిస్తాం. అన్నీ తెలుసని తప్పులు చేయొద్దు.. నేర్చుకుందాం.. రాష్ట్రానికి ఉపయోగపడాం."అని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవంలో పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.














# జిల్లా కలెక్టర్ చొరవతో జిల్లాలోని బీసీ, ఎస్సీ బాలికల వసతి గృహాలకు సోలార్ లైట్లు ఏర్పాటు





## భీమవరం సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ కాలేజీ బాలికల వసతి గృహంలో సోలార్ లైటింగ్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి
## విద్యార్థినులు బాగా చదివి క్యాంపస్ సెలక్షన్స్‌లో ఉద్యోగాలు సాధించాలి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**బీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 29నంది పత్రిక** భీమవరం పట్టణంలోని రైతు బజార్ సమీపంలో ఉన్న సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ కాలేజీ గర్ల్స్ వసతి గృహాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో ఇటీవల జిల్లా కలెక్టర్ చొరవతో రెండు వసతి గృహాల్లో ఏర్పాటు చేసిన 10 సోలార్ లాంపుల పనితీరును పరిశీలించారు. సోలార్ లైటింగ్ వ్యవస్థ గురించి విద్యార్థినులను అడిగి తెలుసుకోగా, వెలుతురు సరిపడా ఉండి ఎలాంటి ఇబ్బందులు లేవని వారు తెలిపారు. అవసరమైన మార్పులు లేదా సవరణలు ఉంటే వెంటనే తెలియజేయాలని సూచించారు. అనంతరం వసతి గృహంలోని స్టోర్ రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్, అక్కడ ఉన్న పెద్ద మొత్తంలో నిల్వలను గమనించి వివరాలు తెలుసుకున్నారు. రాబోయే విద్యాసంవత్సరానికి అవసరమైన దుప్పట్లు, జంఖానాలు ముందుగానే అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. వంటశాలను పరిశీలించిన అనంతరం, ఆర్వో ప్లాంట్ వద్ద త్రాగునీటి సౌకర్యాన్ని సమీక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు త్రాగునీటి కోసం ఒకే కొళాయి ఉండటం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్, ఇప్పటికే ఉన్న నీటి కనెక్షన్‌కు అదనంగా మరో కొళాయి ఏర్పాటు చేయాలని, మున్సిపల్ కమిషనర్‌తో సమన్వయం చేసుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత సోషల్ వెల్ఫేర్ అధికారిని ఆదేశించారు. తదుపరి విద్యార్థినులతో ప్రత్యక్షంగా మాట్లాడిన జిల్లా కలెక్టర్, వారు తమ చదువుపై మరింత దృష్టి పెట్టాలని సూచించారు. గత సంవత్సరాల్లో ఈ కళాశాలకు చెందిన విద్యార్థులు క్యాంపస్ ఇంటర్వ్యూల ద్వారా మంచి ఉద్యోగాలు సాధించిన విషయాన్ని ప్రస్తావిస్తూ, వారిని ఆదర్శంగా తీసుకుని మీరూ కృషి చేసి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని హితవు పలికారు.

జిల్లాలో ఉన్న మెత్తం 33 బీసీ, ఎస్సీ బాలిక వసతి గృహాలకు మాత్రమే 80 సోలార్ లైట్లు సిఎస్ఆర్ ఫండ్స్ తో జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా సామాజిక సంక్షేమ శాఖ అధికారి ఎ.వి అరుణ కుమారి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఏ.వి. సూరిబాబు, వసతి గృహ సంక్షేమ అధికారి సిహెచ్.భానుమణి తదితరులు పాల్గొన్నారు..





# జిల్లాలో సాధారణ స్థితికి చేరుకున్న పెట్రోల్ బంకులు

## డీజిల్ కొరత పూర్తిగా నివారణ
## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**బీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 29నంది పత్రిక** జిల్లాలో గత కొన్ని రోజులుగా తలెత్తిన డీజిల్ కొరత సమస్యను సమర్ధవంతంగా ఎదుర్కొని, ప్రస్తుతం పరిస్థితిని పూర్తిగా సాధారణ స్థితికి తీసుకువచ్చినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. గత నాలుగు రోజులుగా జిల్లా వ్యాప్తంగా కలెక్టర్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, పెట్రోల్ బంకుల పరిస్థితిని సమీక్షించారు. ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో నిరంతరం సమన్వయం కొనసాగిస్తూ, సరఫరా వ్యవస్థను మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు చేపట్టారు. ఈ చర్యల ఫలితంగా జిల్లాలో ఎక్కడా కూడా డీజిల్ కొరత లేకుండా పరిస్థితి పూర్తిగా నియంత్రణలోకి వచ్చింది. జిల్లాలో మొత్తం 165 పెట్రోలు బంకులు ఉండగా, బుధవారం నాటికి అందులో పెట్రోల్ నిల్వలు 759.12 కిలో లీటర్లు, డీజిల్ నిల్వలు 488.826 కిలో లీటర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అదనపు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆయిల్ కంపెనీల ద్వారా మరింత సరఫరా కోసం పెట్రోల్ 694 కిలో లీటర్లు, డీజిల్ 1,243 కిలో లీటర్లకు ఇండెంట్లు పంపినట్లు వెల్లడించారు. ప్రస్తుతం జిల్లాలో ఎక్కడా డీజిల్ కొరత లేకపోవడంతో, రైతులకు ముఖ్యంగా వరి కోతల కోసం వినియోగించే హార్వెస్టింగ్ యంత్రాలకు ఎటువంటి ఇబ్బందులు లేవని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే ఆక్వా రంగానికి సంబంధించిన కార్యకలాపాలకూ డీజిల్ సరఫరా నిరాటంకంగా కొనసాగుతోందని తెలిపారు. డీజిల్ కొరత కారణంగా వ్యవసాయ కార్యకలాపాలు ప్రభావితమవుతాయనే ఆందోళన అవసరం లేదని పేర్కొంటూ, జిల్లాలో ఎక్కడా వరి కోతలు నిలిచిపోలేదని తెలిపారు. పరిస్థితి పూర్తిగా సాధారణ స్థితికి చేరుకున్నందున ప్రజలు ఆందోళన చెందకుండా, తమ అవసరాల మేరకు మాత్రమే పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేయాలని సూచించారు. జిల్లా ప్రజలు ఎప్పటిలాగే ఆయిల్ వినియోగంలో సాధారణ విధానాన్ని కొనసాగించాలని, అనవసరంగా నిల్వలు చేసుకోవడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్ర టిడిపి కార్యదర్శిగా ప్రమాణస్వీకారం చేసిన అన్నా అనితాయాదవ్





**తిరుపతిబ్యూరో చీఫ్ , ఏప్రిల్ 29నంది పత్రిక :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా అన్న అనిత యాదవ్ ప్రమాణస్వీకారం చేశారు. బుధవారం నాడు మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కమిటీ ప్రమాణస్వీకారం మహోత్సవం అత్యంత వేడుకగా జరిగింది. టిడిపి ప్రమాణ స్వీకార మహోత్సవంలో ముందుగా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు విగ్రహానికి నివాళు లర్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ సమక్షంలో నూతన కమిటీ సభ్యులతో కలిసి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా అన్న అనితా యాదవ్ ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సంక్షేమం,అభివృద్ధి, పరిపూర్ణమైన రాజనీతి దర్శకుడు అంటే చంద్రబాబునాయుడుఅని అలాంటి నాయకుడు మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండడం ప్రజల అదృష్టమన్నారు. ఇక ఎన్నికల ముందు రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో శ్రమలను అదికమించిన యువగళం రథసారధి రాష్ట్ర ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన పాదయాత్రల సందర్బంగా రాష్ట్ర ప్రజల ఎదుర్కొంటున్న సమస్యల పైన గత పాలకులు రాష్ట్ర అభివృద్ధిని ఎలా విధులు చేశారు, ఎలా అవినీతి కుంభకోణాలులకు పాల్పడ్డారు అన్న అంశంపై పరిపూర్ణమైన అవగాహన పొందిన యువనేతగా ముందుకు సాగుతున్నారు అని అన్నారు.అలాంటి నాయకుల సారధ్యంలో కార్యదర్శిగా పార్టీలో ఉండడం ఒక గొప్ప అవకాశం గా భావిస్తున్నాను అని అన్న అనితా యాదవ్అన్నారు. ఏదేమైనా ఆంధ్ర ప్రజల బంగారు భవిష్యత్తు కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమని ఆమె అన్నారు.

# మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగంపై గట్టి నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి





## ఇంటర్మీడియట్ కళాశాలలు క్రీడా పోటీలు దగ్గర ప్రత్యేక నిఘా పెట్టాలి
## కాలేజీలలో డ్రగ్స్ నివారణ పై అవగాహన కల్పించాలి
## అన్ని ప్రభుత్వ శాఖల సహకారంతో డ్రగ్స్ ను నిర్మించాలి
## నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

మాదక ద్రవ్యాలు రవాణా, విక్రయం, వినియోగంపై గట్టి నిగా పెంచాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం మినీ మీటింగ్ హాల్ లో నార్కోటిక్స్ కోఆర్డినేషన్ సమావేశం జిల్లా కలెక్టర్, ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ , అడిషనల్ ఎస్పి లక్ష్మీనారాయణ తో కలిసి నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో డ్రగ్స్‌కు సంబంధించిన అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. యువతను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఇంటర్మీడియట్ కళాశాలలు, క్రీడా పోటీల వద్ద ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. విద్యార్థులను దుష్ప్రవర్తనల నుండి దూరంగా ఉంచేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.గ్రామ, వార్డు స్థాయిలో ఏర్పాటు చేసిన యాంటీ డ్రగ్ కమిటీలు సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, వాటి కార్యకలాపాలను క్రమం తప్పకుండా సమీక్షించాలని సూచించారు. అలాగే ఇంటర్మీడియట్ కళాశాలల్లో డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక క్యాలెండర్ రూపొందించి, దాని ప్రకారం కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు.జిల్లా విద్యా అధికారి విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని, విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక నష్టాలను వివరించాలని ఆదేశించారు.

అదే విధంగా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ డ్రగ్స్ సరఫరా, నిల్వ, వినియోగంపై కఠిన తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో అన్ని సంబంధిత శాఖలు పరస్పర సహకారంతో పనిచేసి డ్రగ్స్ సమస్యను పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ మాట్లాడుతూ, కాలేజీ,ఫ్యాక్టరీ,

గ్రామాలలో డ్రగ్స్ పై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. యువత డ్రగ్స్ కి అలవాటు పడకుండా చూడాలన్నారు.ప్రజల్లో అవగాహన పెంపు ద్వారా డ్రగ్స్ వినియోగాన్ని తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపర్నెంట్ విష్ణుమూర్తి, డీఈవో సత్యనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి సాయి కృష్ణ, జిల్లా వైద్యాధికారి మనోహర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం

మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామ పంచాయతీలో మేకల యాకోబు– శ్యామల దంపతులు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొని, బుధవారం గృహప్రవేశ కార్యక్రమానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లబ్ధిదారు కుటుంబ సభ్యులతో కలిసి గృహప్రవేశ వేడుకలో పాల్గొని, కొత్త ఇంట్లో సుఖసంతోషాలతో జీవించాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మచ్చ నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల రవి, రాగం మల్లయ్య, బారాసు సంపత్, మానాది వెంకన్న, సామకూరి వెంకన్న,తహశీల్దార్ సూర్యప్రకాష్, ఎంపీడీఓ ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్, హరీశ్ రావుపై కాంగ్రెస్ నేత సంపత్ కుమార్ పరువు నష్టం దావా

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ సీనియర్ నేత హరీశ్ రావులపై ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ పరువు నష్టం దావా వేశారు. నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో వారిపై దావా వేశానని ఆయన తెలిపారు. వారు తనపై, కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారం చేశారని ఆరోపించారు. మూడు నెలల క్రితం జరిగిన చిన్న సంఘటనను ఆధారంగా చేసుకుని తనపై వారు తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. వారు తమ సొంత మీడియా, సోషల్ మీడియాలో తమపై అసత్య ప్రచారం చేసి, తమ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తున్నారని వాపోయారు. వారు నీచ రాజకీయాలు చేస్తున్నారని, కానీ అలాంటిది సరికాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై లేదా తనపై తప్పుడు ప్రచారాలు చేయడాన్ని తాము సహించేది లేదని అన్నారు. అందుకే కోర్టుకు వచ్చామని తెలిపారు. ప్రజాప్రతినిధులుగా వారికి చట్టబద్ధంగా విమర్శించే, ప్రశ్నించే హక్కు ఉందని, కానీ ఇష్టారీతిన రాయవద్దని సూచించారు.

ఒక కాంట్రాక్టర్ వద్ద తాను రూ.8 కోట్లు అడిగినట్లు బీఆర్ఎస్ అసత్య ప్రచారం చేసిందని సంపత్ కుమార్ మండిపడ్డారు. బీఆర్ఎస్ ఇటువంటి రాజకీయాలు మానుకోవాలని ఆయన హితవు పలికారు. లేదంటే వారు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# కొండమల్లేపల్లి గురుకుల పాఠశాలలలో 100 శాతం ఉత్తీర్ణత







**జడ్పీ పాఠశాలలో 99 శాతం ఉత్తీర్ణత**

**విద్యార్థులను అభినందించిన**

**ఎంఈఓ నాగేశ్వరరావు**

కొండమల్లేపల్లి మండలంలోని ప్రభుత్వ గురుకుల పాఠశాలలో 10వ తరగతి ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత పొందగా కొండమల్లేపల్లి జెడ్పి ఉన్నత పాఠశాలలో 99 శాతం ఉత్తీర్ణత సాధించగా,చింతకుంట్ల ప్రభుత్వ జెడ్పి ఉన్నత పాఠశాలలో మాత్రం 100 శాతం ఫలితాలు పొందినారు. ఈ సందర్భంగా మండలంలో ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారిగా పని చేస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను అధ్యాపక బృందంతో కలిసి అభినందించారు. కొండమల్లేపల్లి మండలంలో సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో, ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో, జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో 100 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

**కస్తూర్బా గురుకుల పాఠశాలలో మాత్రం 96 శాతం ఉత్తీర్ణత సాధించారు.** జిల్లాలోనే కొండమల్లేపల్లి జెడ్పి ఉన్నత పాఠశాలకు ప్రత్యేక స్థానం ఉన్నది. ఈ పాఠశాలలో అత్యధిక విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఒక్క పదవ తరగతి చదువుకునే వారే 198 మంది విద్యార్థుల ఉండి పరీక్ష హాజరు కాగా 196 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

పి అజయ్ 565 మార్కులు పొంది పాఠశాలలో టాపర్గా నిలిచారు. జడ్పీ పాఠశాలలో 500 మార్కులకు పైగా 20 మంది విద్యార్థులు సాధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు.

# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి.

**రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలి.**

**కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ స్నేహ శబరిష్.**



మహబూబాబాద్ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను మరింత వేగవంతం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్ అధికారులను ఆదేశించారు. బుధవారం సీరోలు మండలం ఉప్పరిగూడెం, కాంపల్లి, కురవి మండలాల్లో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా సహకార శాఖ ఆధ్వర్యంలో 150, ఐకెపి ద్వారా 50, గిరిజన కార్పొరేషన్ ద్వారా 8, మెప్మా ఆధ్వర్యంలో 1 కేంద్రం ఏర్పాటు చేసి మొత్తం 209 కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి ధాన్యం సేకరిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 3,934.860 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.అకాల వర్షాల సూచనలు ఉన్న నేపథ్యంలో రైతులను అప్రమత్తం చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలని అధికారులకు సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా మాయిశ్చర్ స్థాయులు ఉండేలా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. కేంద్రాల వద్ద తాగునీరు, వైద్య శిబిరాలు, వాహన సౌకర్యం, గన్నీ సంచులు, మాయిశ్చర్ మిషన్లు, ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు, టెంట్లు, కుర్చీలు తదితర అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన రైతుల ఖాతా వివరాలను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేసి డబ్బులు త్వరితగతిన రైతుల ఖాతాల్లో జమయ్యేలా సంబంధిత కేంద్రాల నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, సివిల్ సప్లై అధికారి రమేష్, మేనేజర్ సివిల్ సప్లై నరసింహరావు, సంబంధిత అధికారులు, కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.



# జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలు కాపాడాలి





**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**రోడ్డు ప్రమాదాలు తగ్గించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకం**

**అధిక వేగం వల్ల ప్రమాదాలు**

**వేగ పరిమితిని కచ్చితంగా అమలు చేయాలి**

**సీటు బెల్టు హెల్మెట్ ధరించే విధంగా చూడాలి**

**అన్ని శాఖలు సమన్వయంతో రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి**

జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించడం, విలువైన ప్రాణాలను కాపాడటానికి పకడ్బందీగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్, అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ, ట్రాఫిక్ డిఎస్పీ ప్రభాకర్ రెడ్డి,జిల్లా స్థాయి అధికారులు, జాతీయ రహదారుల అధికారులు, ఇంజనీరింగ్, రవాణా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకమైనవని అన్నారు. ఈ చర్యలను తీసుకోవడంలో అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరమని, ప్రతి శాఖ సమిష్టిగా పని చేయాలని సూచించారు. మానవ తప్పిదాలు, వాహనాలు, అత్యధిక వేగం వలన రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయన్నారు. రోడ్లపై రుంబుల్ స్ట్రిప్స్, స్టడ్స్,స్పీడ్ లిమిట్,సూచిక బోర్డులు, బ్లింకర్స్ వంటివి ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయంతో జిల్లాల్లో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండ పటిష్టంగా ఏర్పాట్లు చేయాలన్నారు.

అధిక వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వేగ పరిమితిని ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు సీటు బెల్టు, హెల్మెట్ ధరించే విధంగా చూడాలన్నారు. విజయవాడ, వరంగల్ హైవే పై ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ మాట్లడుతూ, అవసరం ఉన్నచోట స్పీడ్ లిమిట్ బోర్డ్స్, లైటింగ్, భారికేడింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, ఆర్ అండ్ బి అధికారి సరిత, ట్రాన్స్పోర్ట్ అధికారి సాయి కృష్ణా, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వేసవి ఉచిత క్రీడా శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-జీఎంలు మధుసూదన్, నాగేశ్వరరావు**

వేసవికాల ఉచిత క్రీడా శిక్షణా శిబిరాన్ని చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని రామగుండం 3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు సూచించారు. రామగుండం 3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2026-27 సంవత్సరానికి గాను సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి క్రీడాప్రాంగణంలో 18 సంవత్సరాల లోపు ఉన్న సింగరేణి ఉద్యోగుల పిల్లల కోసం నిర్వహించనున్న వేసవికాల ఉచిత క్రీడా శిక్షణా శిబిరాన్ని బుధవారం వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు శారీరక దారుఢ్యం కోసమే కాకుండా, మానసిక ఉల్లాసానికి కూడా దోహదపడతాయన్నారు. ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా సింగరేణి సంస్థ ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుందనీ, ఉద్యోగుల కోసమే కాకుండా వారి పిల్లల కోసం కూడా ఇలాంటి కార్యక్రమాలు గత కొద్ది సంవత్సరాలుగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున వేసవి సెలవుల్లో నిర్వహిస్తున్న ఇలాంటి క్రీడా శిక్షణా శిబిరాన్ని పిల్లలందరూ సద్వినియోగం చేసుకొని, ఆయా క్రీడా విభాగాలలో నైపుణ్యం పెంపొందించుకోవాలని కోరారు. దీనిలో భాగంగా ఫుట్ బాల్, వాలీబాల్, విలువిద్య, హాకీ క్రీడా విభాగాలలో 25 రోజుల పాటు శిక్షణా శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడా మైదానంలో ఉన్న సదుపాయాలను పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు. శిక్షకులు హాజరైన పిల్లలలో క్రీడా నైపుణ్యాన్ని పెంచాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న వేసవి కాల ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వైవి.రావు, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఎస్వోటు జియంలు బివి.సత్య నారాయణ, బండి సత్య నారాయణ, పర్సనల్



# బాలల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత






**అదనపు కలెక్టర్ భాస్కరరావు**

**బొమ్మలరామారం కేజీబీవీ బాలికల పాఠశాల సందర్శన**

**బాలికలు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలి**

**18 సంవత్సరాల నిండే వరకు చదువుపైనే శ్రద్ధ పెట్టాలి**

**విద్యార్థుల రక్షణ చట్టాలు బాలలపై జరిగే అన్యాయాలపై అవగాహన కల్పించిన కలెక్టర్**

బాలల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, తదనుగుణంగా పిల్లలకు సురక్షిత వాతావరణాన్ని కల్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తెలిపారు.బుధవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా దత్తత సహాయ వాణీ (చైల్డ్ సేఫ్టీ.. సే టు నో డ్రగ్స్) బొమ్మల రామారం కేజీబీవీ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, బాలికలు సామాజిక మాధ్యమాలకు అలవాటు పడకుండా వారి భవిష్యత్తు కు కావలసిన నైపుణ్యాలు పెంచుకోవాలన్నారు. తద్వారా జీవితంలో మంచి పేరు ప్రఖ్యాతులు వస్తాయని తెలిపారు.

బాలికలు 18 సంవత్సరాలు నిండే వరకు కేవలం చదువు పైన మాత్రమే శ్రద్ధ ఉండాలని సూచించారు. విద్యార్థుల హక్కులు, రక్షణ చట్టాలు, బాలలపై జరిగే అన్యాయాలను నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావు, డీఎస్పీ. శ్రీనివాస్ నాయుడు, బి ఆర్ బి కో- ఆర్డినేటర్ అనంత లక్ష్మీ, సిడిపిఓ శైలజ,తహసీల్దార్, కేజీబీవీ ఎస్ ఓ రమాదేవి,

జిల్లా మహిళా సాధికారత టీం డీసీపీయూ,చైల్డ్ లైన్ సిబ్బంది తదితరుల పాల్గొన్నారు.

**ఆలేరు పదో తరగతి ఏకశిలా స్కూలు ప్రతిభవంతులుగా నిలిచిన విద్యార్థులు**

**ఆలేరు ఏప్రిల్ 29** ఆలేరు పట్టణ కేంద్రంలోని ఏకశిలా స్కూల్ 100% స్కూల్ విద్యార్థులు ప్రతిభా సాధించారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఇందిరా ఉత్తీర్ణైన విద్యార్థులకు పూల బక్కన మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో

ఏకశిలా స్కూల్ ఉపాధ్యాయులు, యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు

# స్వర్ణ గిరిలో శ్రీ స్వామివారికి శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ





**అంగరంగ వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం**

**వైభవంగా జరిగిన శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవం**

**33 కోట్ల దేవతలు కొలువుదీరిన గోపృష్ట దర్శనం**

**లోక కళ్యాణం కోసం శ్రీ సుదర్శన నారసింహ హవనం**

**శ్రీవారి దివ్యాన్న ప్రసాదాన్ని స్వీకరించిన 3000 మంది భక్తులు**

**సహస్ర దీపకాంతలు వెలుగులలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీవారు**

**శ్రీవారిని దర్శించుకుని పరవశులైన భక్తులు**

**యాదాద్రి భువనగిరి జిల్లా** కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతఃకాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించారు. అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించారు. శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణ లతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. బుధవారం సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో,శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులైనారు. విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి, అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా 3000 మంది భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.

అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణ లతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.

# రైతులకు పంపిణీ చేసే యూరియా విత్తనాలపై నిఘా ఉంచాలి

**అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి**

**ఎరువుల అక్రమ తరలింపును అడ్డుకోవాలి**

**టాస్క్ ఫోర్స్ టీములు విరివిగా సోదాలు నిర్వహించాలి**



**యాదాద్రి భువనగిరి** బుధవారం ఐఒడిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంక రెడ్డి ఆధ్వర్యంలో విత్తనములు, ఎరువుల వినియోగము, అక్రమ తరలింపుల గూర్చి జిల్లా, మండల పరిధి టాస్కోర్స్ టీమ్స్ మెంబర్స్ కి సమావేశం న నిర్వహించారు. వానకాలం 2026 సీజన్ కు సంబంధించి ప్రారంభం అయినందువలన వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు పంపిణీ చేసే యూరియా, విత్తనంలపై నిఘా ఉంచడానికి మండల, జిల్లా పరిధిలో టీమ్లను ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లాలో హెచ్ టి కాటన్ విత్తనాల విక్రయాన్ని సమగ్రంగా నిర్మూలించడానికి తగిన సూచనలు చేశారు. సబ్సిడీ యూరియాను రిటైలర్ దగ్గర ఎరువుల ఉత్పత్తి కంపెనీల దగ్గర, జిల్లా బోర్డర్ల దగ్గర అక్రమంగా తరలింపు, అనవసరపు వినియోగాలను నిర్మూలించడాని టాస్క్ ఫోర్స్ టీమ్స్ విరివిగా సోదాల నిర్వహించవలసినదిగా సూచించబడినది. ఈ సమావేశములో జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంక రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి, వ్యవసాయ శాఖ, రెవెన్యూ, పోలీస్, ఇండస్ట్రీస్, సివిల్ సప్లైస్ లేబర్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# చలివేంద్రాలు దాహార్తిని తీరుస్తాయి: మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి...



**మల్కాజిగిరి, ఏప్రిల్ 29,** :మల్కాజ్గిరి చౌరస్తా, ఆనంద్ బాగ్ చౌరస్తాలలో చలివేంద్రాలను ప్రారంభించిన మైనంపల్లి జీడి సంపత్ కుమార్ గౌడ్ గోంగికర్ అరుణ్ కుమార్ లను అభినందించిన మైనంపల్లి చలివేంద్రాలు బాటసారుల దాహార్తిని తీరుస్తాయని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. బుధవారం మల్కాజిగిరి డివిజన్ నియోజకవర్గ పరిధిలోని మల్కాజిగిరి చౌరస్తా, ఆనంద్ బాగ్ చౌరస్తాలలో డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు గోగీకర్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్ర ప్రారంభోత్సవానికి మైనంపల్లి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాటసారులు తిరిగే ప్రతి ఏరియాలో వారి దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. నీళ్ల దానం ఎంతో మంచిదని పేర్కొన్నారు. ఎండలు విపరీతంగా ఉన్నందువలన బాటసారులు ప్రజలు అతి ఎక్కువ మోతాదులో నీళ్లను త్రాగాలని సూచించారు. పని ఒత్తిడి వలన నీళ్లు తాగకుండా అనారోగ్యాలకు గురికావద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్ యాదవ్, బీకే శ్రీనివాస్, గుండా నిరంజన్, జి ఎన్ వి సతీష్, పార్థసారథి, చరణ్ జిత్, రవీందర్ రెడ్డి నిరుగొండ నాగేందర్, సంజయ్ మహేందర్ కుమార్, రాజు, చారి, ఆసిన్, భూదేవి, ఇంద్ర, రవీంద్ర లతోపాటు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.




# చల్లవేంద్రాను ప్రారంభించిన ప్రభుత్వ విప్ బిర్ల ఐలయ్య

– ఆలేరు పట్టణ కేంద్రంలోని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బస్టాండ్ చౌరస్తా దగ్గర చల్లవేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య. ఈ కార్యక్రమంలో బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి నీలం వెంకటస్వామి, కౌన్సిలర్లు, ఆలేరు పట్టణ వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు, జూకంటి సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# కొంపల్లి సర్కిల్ ఆస్తి పన్ను వసూళ్లలో విశిష్ట విజయం

కమిషనర్ ఆదేశాల మేరకు సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని కొంపల్లి సర్కిల్ ఆస్తి పన్ను వసూళ్లలో విశిష్ట విజయాన్ని సాధించినందుకు సంతోషంగా తెలియజేస్తున్నాము. 5% రిబేట్ పథకం కింద నిర్దేశించిన రూ.12.24 కోట్ల లక్ష్యాన్ని, కొంపల్లి సర్కిల్ నెలాఖరు ముగియడానికి 2 రోజుల ముందుగానే 100% వసూళ్లు పూర్తి చేసి, కార్పొరేషన్ లో 2వ స్థానం సాధించింది. ప్రస్తుతం రిబేట్ పథకానికి గడువు 30 ఏప్రిల్ 2026 వరకు మాత్రమే ఉండగా, ఇంకా ఒక రోజు మాత్రమే మిగిలి ఉన్నందున, పన్ను చెల్లించని వారు ఈ అవకాశాన్ని వినియోగించుకుని వెంటనే పన్నులు చెల్లించగలరుఅని ఆయన కోరారు.

# కృష్ణానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ మను చౌదరి



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా** అల్వాల్ మండలం పరిధిలోని కృష్ణానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ మను చౌదరి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించిన ఆయన, రోగులకు అందుతున్న వైద్య సేవలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు అందుతున్న సేవలపై కలెక్టర్ ఆరా తీశారు. దీనిపై సిబ్బంది స్పందిస్తూ గర్భిణీలు క్రమం తప్పకుండా చెకప్ కోసం ఇక్కడికి వస్తున్నారని, అయితే ప్రసవాలు కోసం వారిని అల్వాల్ పీహెచ్‌సీకి పంపిస్తున్నామని తెలిపారు. రక్త నమూనాల సేకరణ ఇక్కడే జరుగుతున్నప్పటికీ, పరీక్షల కోసం వాటిని అల్వాల్ పీహెచ్‌సీకి పంపాల్సి వస్తోందని సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఆసుపత్రి కొనసాగుతున్న భవనం సరిపోవడం లేదని, కార్యకలాపాలకు ఇబ్బందిగా ఉందని సిబ్బంది కలెక్టర్ కు వివరించారు. ఆసుపత్రిని విశాలమైన చోటుకి తరలించాలని వారు విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ మందుల స్టోర్ రూమ్‌ను స్వయంగా తనిఖీ చేశారు. మందుల నిల్వలు, వాటి గడువు ముగిసే తేదీలను క్షుణ్ణంగా పరిశీలించి, నాణ్యమైన మందులు మాత్రమే రోగులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఆసుపత్రి భవన సమస్యపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్, తగిన స్థలాన్ని అన్వేషించాలని అల్వాల్ తహసీల్దార్‌ను ఆదేశించారు. అలాగే, భవన మార్పునకు సంబంధించి అధికారికంగా ప్రతిపాదనలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయాలని ఆసుపత్రి అధికారులను సూచించారు. ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఎటువంటి జాప్యం జరగకూడదని, స్థానిక ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఆల్వాల్ తహసీల్దార్ రాములు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రాజీవ్ రాహదారికి భూమి ఇవ్వడానికి వచ్చిన రైతులు, స్థలయాజమానులతో చర్చించిన కలెక్టర్ మను చౌదరి



డిఎల్ఎన్ సి మీటింగ్ రాజీవ్ రహదారి కోసం స్వచ్ఛందంగా భూమిని ఇచ్చేందుకు ముందుకు వచ్చిన తూముకుంట రైతులు, స్థల యజమానులతో జిల్లా కలెక్టర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జరిపిన 'ధర నిర్ణయ' సమావేశంలో నిర్ణయించారు. రాజీవ్ రాహదారికి భూమి ఇవ్వడానికి స్వచ్ఛంధంగా ముందుకు వచ్చిన రైతులు, స్థలయాజమానులతో చర్చించిన కలెక్టర్ మను చౌదరి. బుధవారం షామీర్పేట లోని ఎలివేటెడ్ కారిడార్ లో పోయే స్థలాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా షామీర్పేట స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మాలతి, ఎమ్మార్వో సుచరిత లను భూ వివరాలను అడిగి తెలుసుకున్నారు.



# పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రగతి విద్యార్థుల ప్రభంజనం




పదవ తరగతి పరీక్ష ఫలితాలలో సెంటినరీ కాలనీలోని ప్రగతి పాఠశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి తెలిపారు., వీరిలో అక్షయ, లక్ష్మీ కార్తిక 565, అంజన శ్రీ 561 మార్కులు సాధించారు. వీరికి పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి శుభాకాంక్షల తెలిపారు. ఈ మార్కులు సాధించడానికి కృషి చేసిన అధ్యాపక బృందాన్ని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ కొప్పుల గోవర్ధన్ రావు, అధ్యాపకులు వీర్రాజు, రవీందర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## మంచికి మానవత్వానికి అండగా నిలుస్తున్న వేములపల్లి కృష్ణ అర్జున్ రావు



మండల కేంద్రమైన అశ్వాపురంలో ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన ఎస్సీ కాలనీకి చెందిన గద్దల బద్రమ్మ ఇటీవల మృతి చెందింది వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నది అనే విషయాన్ని తెలుసుకున్న వేములపల్లి కృష్ణార్జునరావు వెంటనే స్పందించి దశదినకర్మలకు బుధవారం 50 కేజీల బియ్యం ఇచ్చి తన ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలోగద్దల రామకృష్ణ, చెట్టిపల్లి శేఖర్. చుంచు సందీప్,కొమ్ము రాంబాబు, మడిపల్లి రమేష్ గద్దల చందు. గణేష్, గద్దల బంగారం, మురికిపూడి వెంకటేశ్వర్లు. కత్తి కృష్ణ, గిద్దె నర్సింహా, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## మర్రిపల్లి గూడెంలో బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన తక్కలపల్లి సత్యనారాయణ రావు

: హుజురాబాద్ నియోజకవర్గం, కమలాపూర్ మండలం, మర్రిపల్లి గూడెం గ్రామంలో విషాదం నెలకొంది. బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్త నరేష్ తండ్రి నరహరి మరణించడంతో, ఆ కుటుంబాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు తక్కలపల్లి సత్యనారాయణ రావు బుధవారం పరామర్శించారు. నరహరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన సత్యనారాయణ రావు, అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. ఈ కష్టసమయంలో పార్టీ పరంగాను, వ్యక్తిగతంగాను అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో సత్యనారాయణ రావుతో పాటు పలువురు స్థానిక నాయకులు బోయిని శ్రావణ్ యాదవ్, కమలాపూర్ మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులుమర్రిపల్లి గూడెం వార్డు మెంబర్లు, గ్రామ మాజీ సర్పంచ్, మండల , గ్రామ స్థాయి బీఆర్ఎస్ కార్యకర్తలు. నరహరి మృతి పట్ల గ్రామస్తులు , బీఆర్ఎస్ శ్రేణులు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.



# వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందాలి

**కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల**

**సాధారణ ప్రసవాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి**

**ఆసుపత్రులలో వైద్యాధికారులు, వైద్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలి**

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమీక్ష నిర్వహణ**

జిల్లాలో పనిచేస్తున్న వైద్యాధికారులు, వైద్య సిబ్బంది ఆసుపత్రిలో అందుబాటులో ఉండి వచ్చే వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోగులకు అందుతున్న సేవలు, వసతుల కల్పన , అంబులెన్స్ పనితీరు, ఖాళీలు, అమ్మ ఒడి, ఆరోగ్యశ్రీ, టీబి కేసుల వివరాలు, ఇమినైజేషన్ కార్యక్రమం అలాగే డాక్టర్స్, సిబ్బంది వివరాలు ఆమె అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఉన్నటువంటి 15 క్లస్టర్ లలో వైద్యుల పర్యవేక్షణ నిరంతరం కొనసాగాలని అలాగే క్లస్టర్ యొక్క వివరాలు, ఆ ప్రాంత జనాభా వివరాలను అందించాలని ఆదేశించారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ కాన్పులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ సి సెక్షన్ ను తగ్గించాలని వైద్యాధికారులకు సూచించారు. జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేట్ ఆస్పత్రుల డేటాను సేకరించాలని, నిరంతరం తనిఖీలు చేపట్టాలని సూచించారు. అలాగే 161 బస్తీ దవాఖాన లలో పూర్తిస్థాయి మందులు, చికిత్స తో శాంపిల్స్ కూడా తప్పక తీసుకొని రోగులకు వైద్య సేవలు అందించాలని సూచించారు. పిల్లలకు ప్రభుత్వ మార్గదర్శకాలు అనుగుణంగా వ్యాక్సినేషన్ తప్పక ఇవ్వాలని, వివిధ వ్యాధులతో బాధపడుతున్న పిల్లలకు మెరుగైన వైద్య చికిత్సలు అందాలని తెలిపారు. ఎంసీ హెచ్ కిట్ల పంపిణీ, ఆర్ బి ఎస్ కే బృందాల పనితీరు ను సంబంధిత వివరాలను వైద్యులతో అడిగి తెలుసుకున్నారు. సాధారణ కాన్పుల రిజిస్ట్రేషన్, సాధారణ కానుకులకు అత్యంత ప్రాధాన్య ఇవ్వాలని జిల్లాలో 63% ఉండడం పై అభినందించారు. టీబి కేసుల పై ప్రత్యేక దృష్టి పెట్టి వ్యాధిగ్రస్తులకు నిరంతరం మందులు, బలవర్ధకమైన ఆహారం పై అవగాహన కల్పించి వ్యాధి నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఇప్పుడు డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ గా ప్రభుత్వం మార్చిందని వాటి పరిధిలో గల జిల్లా ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, డిస్పెన్సరీలు కలిపి 20 ఆసుపత్రుల పనితీరును కూడా సమీక్షించారు. చర్మ, నేత్ర, గైనకాలజీ, బాలల వైద్యం, ఎముకల, జనరల్ మెడిసిన్, సర్జరీ, దంత వైద్య సేవల తీరును సమీక్షించారు. ఆరోగ్య మహిళా క్లినిక్స్, ఇటీవల జరిగిన హజ్ యాత్రికుల వైద్య పరీక్షల నిర్వహణను కూడా సమీక్షించారు.




వైద్యాధికారుల పనితీరును గుర్తించిన కలెక్టర్ సాధారణ ప్రసవాలు పెంచడం, అవసరం లేని సిజేరియన్ ప్రసవాలను తగ్గించడం, వైద్యులు విధి సమయంలో అందుబాటులో ఉండడం, రోగుల రాకపోకలు, డయాగ్నస్టిక్ సేవల వినియోగాన్ని పెంచడం పై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రభుత్వ ఆరోగ్య సేవలు ప్రజలకు సులభంగా, సమర్థవంతంగా అందేలా అన్ని స్థాయిలలో పర్యవేక్షణ అలాగే బాధ్యతాయుత వ్యవస్థలను బలోపేతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశానికి జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటి, జిల్లా ఆరోగ్య సేవల సమన్వయకర్త డాక్టర్ సూర్యశ్రీ, జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ చల్లా దేవి, అదనపు జిల్లా వైద్య అధికారులు, ఎస్పీహెచ్వోలు, ఆస్పత్రుల సూపర్డెంట్లు తదితరులు పాల్గొన్నారు.

**మహిళాభివృధి, శిశు సంక్షేమ అభివృధి..** మహిళాభివృధి, శిశు సంక్షేమ అభివృధి శాఖ వారికి రివ్యూ కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలోని ఐ సి డి ఎస్ ద్వారా నిర్వహించబడే అంగన్వాడీ కేంద్రాల గురించి, పోషణ అభియాన్, సఖి కేంద్రాల నిర్వహణ, మిషన్ శక్తి, మిషన్ వాత్సల్య స్కీమ్, డిపార్ట్మెంట్ హోమ్స్ నిర్వహణ తీరు పై జిల్లా సంక్షేమ అధికారి కలెక్టర్ కు వివరించడం జరిగినది. సంబంధిత శాఖలో ప్రతి ఒక్కరూ చేయవలసిన పనులు సకాలంలో చేయాలని అలాగే ప్రతి క్లస్టర్ లోని ప్రతి అంగన్వాడిని సిడిపివోలు సంబంధిత అధికారులు నిరంతరం తనిఖీలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జారీ చేశారు. ఈ సమీక్ష సమావేశ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వర్ రావు , సిడిపిఓలు, కార్యాలయ పర్యవేక్షకులు , డిసిపి యూనిట్ తదితరులు పాల్గొన్నారు.

**జిల్లాలో ఎస్సీ అభివృద్ధి శాఖపై కలెక్టర్ సమీక్ష.** విద్యా, సంక్షేమ పథకాల సమర్థ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల సూచించారు. బుధవారం షెడ్యూల్ కులాలు సంక్షేమ శాఖ నిర్వహణ తీరుపై ఆమె సంబంధిత అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను సమయానికి అందించాలనీ ఆదేశించారు. ప్రీ మ్యాట్రిక్, పోస్ట్ మ్యాట్రిక్, అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్షిప్ అమలు అమలు తీరు, లబ్ధిదారుల స్థితి, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్ల నిర్వహణపై అధికారులు వివరించారు. కులాంతర వివాహాల ప్రోత్సాహకం, ఎస్సీ న్యాయవాదులకు స్టైపెండ్ వంటి సంక్షేమ పథకాల పురోగతిని కూడా కలెక్టర్ సమీక్షించారు. అన్ని పథకాలు సమయానికి అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. లబ్ధిదారులకు ఆలస్యం లేకుండా ప్రయోజనాలు అందేలా వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. పారదర్శకత బాధ్యతాయుత విధానాలను పాటించాలని సూచించారు. ఎస్సీ వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి పథకాలు ప్రభావవంతంగా అమలు కావాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్, సాంఘిక సంక్షేమ అధికారులు, సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ డ్రైవ్స్, ప్రత్యేక తనిఖీలు..





## ఏడాదిలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో మంచి ఫలితాలు

**ఎక్సైజ్ శాఖలో తనదైన ముద్ర వేసుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షాన్‌వాజ్ ఖాసీం**

ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు తాము పని చేసే కాలంలో తనదైన ముద్ర వేసుకోవడానికి కృషి చేస్తూ ఉంటారు. ఎక్సైజ్ శాఖలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ గా షాన్‌వాజ్ ఖాసీం ఏడాది కాలం పని చేసి బదిలీ పై వెళ్లనున్నారు. 2025 మే 1 నుంచి 30 ఏప్రిల్ 2026 వరకు ఎక్సైజ్ శాఖలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌గా షాన్‌వాజ్ ఖాసిం కొనసాగారు. విధుల్లో చేరిన మొదటి రోజు నుంచి నిత్యం ఉదయం 9 గంటలకు జూమ్ మీటింగ్‌లో ఎక్సైజ్ డీసీలతోనూ, ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యకలాపాలపై వాకబు చేయడంతో క్రైమ్ కంట్రోల్‌కు తగిన సూచనలు సలహాలు ఇస్తూ ఉండేవారు. మరో ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో ఉండే నాలుగు స్టేట్ టాస్క్‌ఫోర్స్ టీమ్‌లకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయడం, నెలవారిగా వారి పనితీరుపై సూచనలు ఇవ్వడం చేస్తూ ఉండేవారు. వీటితోపాటు డ్రగ్స్ కంట్రోల్‌కు ఎన్‌డీపీఎల్ (నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్)కు అడ్డు కట్ట వేయడం, గంజాయి అమ్మకాలు, రవాణ, వినియోగంపై ప్రత్యేక శ్రద్ధతో పట్టు కోవడానికి ప్రణాళికలు వేసేవారు. ప్రతి నెలలో ఎన్‌డీపీఎల్, ఎన్‌డీపీఎస్, నాటుసారా తయారీ, విక్రయాల పై నిరంతర నిఘా పర్యవేక్షణ డైరెక్టర్ గా చేసేవారు. వీటితోపాటు డ్రగ్ కంట్రోల్ డైరెక్టర్‌గా కూడ షానవాజ్ ఖాసీం తనదైన ముద్ర వేసుకున్నారు. తన ఆయాంలో ఎక్సైజ్ శాఖలో ఏడాదిగా చేపట్టిన తనిఖీల నివేదికలను తయారు చేయించి విడుదల చేశారు.

**ఎన్‌డీపీఎస్..** ఏడాదిలో ఎన్‌డీపీఎస్ కిందా గంజాయి, హషీష్ అయిల్, హేరాయిన్, కోకైన్, ఎండిఎంఎ, ఎలఎస్‌డీ, ఓపీఎం 1,275 కేసులను రిజిస్టర్ చేశారు. 2,298 మందిని అరెస్టు చేశారు. 585 వాహనాలను సీజ్ చేశారు.

**ఎన్‌డీపీఎల్..** ఏడాదిలో 1,148 కేసులు నమోదు చేసి 410 మందిని అరెస్ట్ చేసి, 1,148 లీటర్ల లిక్కర్‌ను సీజ్ చేశారు. 51 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అనుమతి లేకుండా లిక్కర్ అమ్మకాలు చేపట్టిన 3,910 మందిపై 4,074 కేసులు నమోదు చేసి 19,492 లీటర్ల లిక్కర్‌ను,14,458 లీటర్ల బీర్లను స్వాధీనం చేసుకున్నారు.

**గుడుంబాపై స్పెషల్ డ్రైవ్స్..** నాటు సారా తయారీ, అమ్మకాలు, రవాణపై దాడులు నిర్వహించి 15,372 కేసులు నమోదు చేశారు. 3,68,838 కేజీల నల్ల బెల్లాన్ని, 66,097 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా 98 కేసుల్లో 126 మందిని అరెస్టు చేసి 48 వాహనాలను స్వాధీనం చేసుకొని 109 గంజాయి మొక్కలను, 428 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌డీపీఎల్‌లో భాగంగా 69 మందిపై కేసులు నమ ఓదు చేసి 957 లీటర్ల మద్యాన్ని పట్టుకున్నారు. మెదక్ నర్సపూర్‌లో రూ.40 లక్షల విలువ చేసే 783 మద్యం బాటిళ్లను పట్టుకోవడం. సూర్యపేట్ జిల్లాలోని హుజూర్‌నగర్‌లో నకిలీ మద్యం తయారీ రాకెట్‌ను పట్టుకోవడం, రెక్టిఫైడ్ స్పిరిట్, కారు, ఇథనాల్, లెబుల్‌ను, లెబుళ్లు తయారు చేసే మిషన్లను, 31 వేల లీటర్ల మద్యాన్ని పట్టుకోవడం హైటేట్‌గా నిలిశాయి. ఇతర రాష్ట్రాల్లో ఉన్న నిందితులను పట్టుకరావడం కూడ జరిగింది. పాల్వంచలో 16 కేజీల గంజాయి తో పాటు ఆరోపిస్తోళ్లను 40 బుల్లెట్లను స్వాధీనం చేసుకోవడం ఎక్సైజ్ చరిత్రలో తొలిసారి ఇది. షానవాస్ కాసిం అయామ్ లోనే జరిగింది.

**సంతృప్తి నిచ్చింది..** ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షాన్‌వాజ్ ఖాసీం ఒక వైపు డ్రగ్ కంట్రోల్‌లోను, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంగా ఏడాదిగా పని చేసిన కాలం సంతృప్తి నిచ్చింది. ప్రభుత్వ అదేశాల మేరకు డ్రగ్స్‌ను, గంజాయిని, నాన్‌డ్యూటి పెయిడ్ లిక్కర్‌ను అరి కట్టడంలో మంచి ఫలితాలను సాధించాం. డ్రగ్స్ కంట్రోల్, ఎక్సైజ్ శాఖలో నా అదేశాల మేరకు అందరు బాగా పని చేశారు.





# సేవ చేయడంలోనే ఆనందం

**అన్నిదానాల్లో నీటి దానం గొప్పది**

**తెలంగాణ చాంబర్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షుడు డాక్టర్ గీసులాల్ జైన్**





**హైదరాబాద్ ఏప్రిల్ 29 సూర్య న్యూస్ :-** అందరూ సేవాభావం అలవర్చుకుంటే సమాజం ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలంగాణ చాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అధ్యక్షుడు డాక్టర్ గీసులాల్ జైన్ తెలిపారు. నల్లకుంట శంకర మఠం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రంలో బుధవారం పాదచారులకు కొర్ర ఉప్మా, మంచినీరు, రస్నా, మజ్జిగ, అంబలిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటిదానం ఎంతో గొప్పదని, నిత్యం రద్దీగా ఉండే నల్లకుంట శంకరమఠం వద్ద వేసవికాలంలో మంచినీరు అందిస్తున్న నిర్వహకులను ఆయన అభినందించారు. చలివేంద్ర ప్రారంభించిన మార్చి 27వ తేదీ నుంచి గత 35 రోజులుగా నిరంతరాయంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహకులను ఆయన ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి మహిళా వాకర్స క్లబ్, నల్లకుంట, హ్యాపీ వాకర్స్ క్లబ్, బాగ్ లింగంపల్లి, అవోపా హైదరాబాద్ పాలక వర్గం ప్రతినిధులు పాల్గొన్నారు.

# సామాజిక చైతన్య స్ఫూర్తి....శ్రీశ్రీ !

కవులు ఎల్లప్పుడూ సమాజాన్ని మేల్కొలుపుతూనే ఉంటారు. సమాజ రుగ్మతలను ప్రశ్నిస్తూనే ఉంటారు. ప్రజలను చైతన్యం చేస్తూనే ఉంటారు. ఇలా ఎందరో తమ రచనల ద్వారా...సమాజహితం కోసం కవిత్వాన్ని రాస్తూ వస్తున్నారు. కాలమేదైనా తమకు అనుభవంలోకి వచ్చిన విషయాలను గమనించి వారు ఆయా కాలాల్లో ప్రజా చైతన్య దీపికలుగా వెలుగొందారు. అలాంటి వారిలో శ్రీరంగం శ్రీనివాసరావు ముందుంటారు. ఆయననే మనం శ్రీశ్రీగా పిలుచుకుంటాం. పాడవోయి భారతీయుడా అని శ్రీశ్రీ రాసిన ఓ సినిమా పాటలో స్వాతంత్ర్యం వచ్చెనని, సభలో పెట్టి, సంబరపడిపోకు అంటారు. అవినీతి, బంధుప్రీతి, చీకటి బజారు.. నిరుద్యోగ సమస్య ఇలా అన్నింటిని కలగలిపి రాసిన ఆ పాట నేటికి స్ఫూర్తి దాయకం. నిజంగా నేటికీ అది నిత్య నూతనం. కాలం మారింది. పాలకులు మారారు. కానీ పరిస్థితులు మారలేదు. ఇవన్నీ కూడా ముందే ఊహించి రాసిన మహాస్రష్ట మన శ్రీశ్రీ. తొలినాళ్లలో సంప్రదాయ ఛందస్సుతో భక్తి గీతాలు రాసినా, వెండితెరపై భావుకత పండించే సినీ గీతాలు రచించినా.. ఆయన అసలు సిసలు రూపం మాత్రం సామాజిక చైతన్యం లోనే ఆవిష్కృతమైంది. తాను జీవించిన కాలం నాటి సమాజ అవసరాలకు, మార్పులకు అనుగుణంగా స్పందిస్తూ, తన కలాన్ని అభ్యుదయ పదం వైపు మళ్ళించిన తీరు సాటిలేనిది. మహాకవి శ్రీరంగం శ్రీనివాసరావు, అందరి ప్రీతిపాత్రమైన 'శ్రీ శ్రీ' జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకోవడం మన కర్తవ్యం. 1910 ఎప్రిల్ 30న విశాఖపట్నంలో జన్మించిన శ్రీ శ్రీ, తన అక్షరాలతో తెలుగు సాహిత్యానికి కొత్త దిశను చూపించిన విప్లవ కవి, హేతువాది, అభ్యుదయవాది. ఆయన రచనలు సామాన్యుడి జీవన సమస్యలను, సమాజంలోని అసమానతలను, అణచివేతలను ప్రతిబింబించి, చైతన్యాన్ని రగిల్చాయి. శ్రీ శ్రీ సాహిత్యం తెలుగు కవిత్వంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికింది. సాంప్రదాయ, ఛందోబద్ధ కవిత్వాన్ని ధిక్కరించి, సామాన్యుడి భాషలో, సమాజ సమస్యలను చర్చించే అభ్యుదయ కవిత్వానికి శ్రీ శ్రీ బాటలు వేశారు. ఆయన అత్యంత ప్రసిద్ధ రచన మహాప్రస్థానం (1950) తెలుగు సాహిత్యంలో ఒక మైలురాయిగా నిలిచింది. మరో ప్రపంచం, మరో ప్రపంచం, మరో ప్రపంచం పిలిచింది! పదండి ముందుకు, పదండి త్రోసుకు! అంటూ కార్మిక, కర్షక, శ్రామిక వర్గాలను ఉత్తేజపరిచే ఈ కవితా సంపుటి, ఆధునిక తెలుగు సాహిత్యాన్ని 'మహాప్రస్థానానికి ముందు, మహాప్రస్థానానికి తర్వాత' అని విభజించేలా చేసింది. శ్రీ శ్రీ కేవలం కవిగా మాత్రమే కాక, తెలుగు సినిమా పాటల రచయితగా కూడా తనదైన ముద్ర వేశారు. అల్లూరి సీతారామరాజు సినిమాలో తెలుగు వీర లేవరా, దీక్ష బూని సాగర అనే పాట తెలుగు సినిమా పాటకు జాతీయ స్థాయి గౌరవాన్ని తెచ్చిపెట్టింది. ప్రాస, శ్లేష, అల్పాక్షరాల్లో అనల్పార్థాన్ని సృష్టించడంలో శ్రీ శ్రీ మేటి. ఆయన పాటలు సందర్భానుసారంగా ఆలోచనను రేకెత్తించేలా ఉంటాయి. శ్రీ శ్రీ ఒక హేతువాది, నాస్తికుడు, అభ్యుదయ వాది. ఆయన అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడిగా, విప్లవ రచయితల సంఘం స్థాపక అధ్యక్షుడిగా సామాజిక మార్పుకు కృషి చేశారు. 1955 సార్వత్రిక ఎన్నికలలో కమ్యూనిస్టుల తరపున ప్రచారం చేసిన శ్రీ శ్రీ, 1969లో తెలంగాణ ఉద్యమ సమయంలో సమైక్యవాదాన్ని సమర్థిస్తూ ప్రదర్శనలు చేశారు. వ్యక్తికి బహువచనం శక్తి అనే ఆయన వాక్యం సమాజంలో చైతన్యాన్ని నింపింది. రాజవీధుల్లో, పండితుల చర్చాగోష్ఠుల్లో, రాజదర్బారుల్లో మాత్రమే వెలుగొందిన తెలుగు సాహిత్యాన్ని సామాన్యుడి చెంతకు తీసుకొచ్చిన మహాకవి శ్రీ శ్రీ అని చెప్పనక్కర్లేదు. నాదొక స్వర్గం! అనర్గళం, అనితర సాధ్యం, నా మార్గం! అంటూ ఆయన చాటిన ఆత్మవిశ్వాసం, తెలుగు జనాన్ని చైతన్యవంతులను చేస్తోంది. ఆయన కవితలు పరుగులు పెడతాయి, సూదుల్లా గుచ్చుకుంటాయి, ఆలోచనను రేకెత్తిస్తాయి. ఆయన సాహిత్య ప్రస్థానాన్ని, బహుముఖీన వ్యక్తిత్వాన్ని ప్రముఖ సినీ కవి వేటూరి శ్రీశ్రీ పుట్టుకతో మనిషి, వృద్ధాప్యంలో మహర్షి, మధ్యలోనే కవి, ఎప్పటికీ ప్రవక్త అన్న వేటూరి మాటలు శ్రీశ్రీ జీవిత కాలక్రమానికి నిలువుటద్దం. సాహితీ లోకంలో ఎన్నో మార్పుల గాలులు వీయవచ్చు, సిద్ధాంతాల తుఫానులు చెలరేగవచ్చు, కానీ శ్రీశ్రీ అనే మహాకవి సష్టించిన అభ్యుదయ భావజాలం అనే సంతకాన్ని ఏ గాలీ చెరిపేయలేదని, దానికి కాలమే కాపలాగా నిలుస్తుందని గుర్తించాలి. శ్రీశ్రీ దృష్టిలో కవిత్వం అంటే కేవలం పదాల పొందిక కాదు. అది ఒక సామాజిక బాధ్యత. కవితా ఓ కవితా! నీ వెలుగుల వెంట పరుగెత్తుతా!' అని పాడుకున్నా, ఆ వెలుగును ఆయన సామాన్యుడి గుడిసెలో వెతకడానికే ప్రయత్నించారు. భావ కవిత్వపు సుకుమారత్వం నుండి 'మరో ప్రపంచం మరో ప్రపంచం మరో ప్రపంచం పిలిచింది' అనే గర్జన వైపు సాగిన ఆయన ప్రయాణం ఒక చారిత్రక అవసరం. 'కాయకష్టం చేసేవాడికి, చెమట చుక్కలు చిందించేవాడికి నా కవిత్వం అంకితం' అని ప్రకటించి నప్పుడు, ఆయన కేవలం ఒక కవిగా కాకుండా సామాజిక విప్లవకారుడిగా అవతరించారు. కుల మతాల చట్రంలో ఇరుక్కుపోయిన సమాజానికి ఆయన అక్షరాలు ఒక శస్త్రచికిత్స వంటివి. 'జగన్నాథ రథచక్రాల్ వస్తున్నాయ్ వస్తుస్తున్నాయ్ పతితులార భ్రష్టులార బాధాసర్పదష్టులార' అంటూ ఆయన ఇచ్చిన పిలుపు సామాన్యుడి గుండెల్లో ఒక ధైర్యాన్ని నింపింది. ఒక కవిగా ఆయన తన సౌందర్యారాధనను కూడా శ్రమలో వెతుక్కున్నారు. అందుకే శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైనది లేనే లేదు అంటూ శ్రామికుడి చెమట చుక్కలో ప్రపంచాన్ని చూశారు. అలాగే యువతను చైతన్య పరచడంలో శ్రీశ్రీ శైలి అనన్యం. సోమరితనాన్ని నిరసిస్తూ ఆయన చేసిన హెచ్చరిక ఇప్పటికీ మార్మోగుతూనే ఉంటుంది. ఎముకలు కుళ్లిన, వయస్సు మళ్లిన సోమరులారా చావండి.. నెత్తురు మండే, శక్తులు నిండే సైనికులారా రారండి! అని పిలుపునిచ్చినప్పుడు, ఆయనలోని ప్రవక్త స్పష్టంగా కనిపిస్తారు. గాలి ఎటు వీచినా, కాలం ఎటు మళ్లినా తన నిబద్ధతను మార్చుకోని ఆ అక్షర యోధుడు, నిప్పులు కురిపించే కన్నులతోనే వెన్నెల లాంటి స్వచ్ఛమైన అభ్యుదయాన్ని కలగన్నారు. కాలం మారుతున్నా, లోకం కొత్త పుంతలు తొక్కుతున్నా, తెలుగువాడి గుండె చప్పుడై వినిపించే శ్రీశ్రీ సంతకం అక్షర సత్యమై నిలిచి ఉంటుంది. నేను సైతం ప్రపంచాగ్నికి సమిధనొక్కటి ఆహుతిచ్చాను అని ప్రకటించిన ఆ మహనీయుడు, తన రచనల ద్వారా సామాన్యుడికి ఆత్మగౌరవాన్ని ప్రసాదించారు.

## మేమే లేకపోతే మీరు ఫ్రెంచ్ మాట్లాడిల్సి వచ్చేది ట్రంప్‌కు బిట్రన్ రాజు ఛార్లెస్ చురకలు

బ్రిటిష్ వారు లేకపోతే అమెరికా ప్రజలు ఫ్రెంచ్ మాట్లాడాల్సి వచ్చేదంటూ బ్రిటన్ రాజు ఛార్లెస్ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను ఎద్దేవా చేస్తూ చురకలు అంటించారు. మంగళవారం రాత్రి అధ్యక్ష కార్యాలయంలో జరిగిన స్టేట్ డిన్నర్‌లో ఆయన సరదాగా మాట్లాడుతూ.. రెండో ప్రపంచ యుద్ధంలో అమెరికా సహాయం చేయకపోతే యూరోపియన్ దేశాల ప్రజలు జర్మన్, జపనీస్ మాట్లాడేవారని ట్రంప్ గతంలో అన్న మాటలను బ్రిటన్ రాజు గుర్తుచేశారు. 'అధ్యక్షా.. అమెరికా లేకపోతే యూరోపియన్ దేశాలు జర్మన్ మాట్లాడేవని మీరు ఇటీవల వ్యాఖ్యానించారు. నేనేం చెబుతున్నానంటే ఒకవేళ మేము లేకపోతే, మీరు ఫ్రెంచ్ మాట్లాడేవారు' అని చార్లెస్ చమత్కరించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com